ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone : 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం!
వారం వారం తప్పక చదవండి
★
వెల : 50 పైసలు

సంపుటి 13 :: సంచిక 209 | విజయవాడ, ఫిబ్రవరి 7, 1973 బుధవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

122879

కర్నూలుకు శ్రీ బసిరెడ్డి ప్రభృతుల పయనం

కాంగ్రెస్ ప్రెసిడెంట్ తరఫున వచ్చిన ఆహ్వానంపై సంప్రతింపులకు

పొరపాటునప్రధానకార్యదర్శినుంచిపిలుపువచ్చినట్టు శ్రీ బి. వి. అభిప్రాయపడినట్టు ఆంధ్ర నాయకుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 6—

మాజీ ఉప ముఖ్యమంత్రి, సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నుంచి వచ్చిన ఆహ్వానాన్ని గురించి పరిశీలించడానికి ప్రత్యేక ఆంధ్రోద్యమానికి నాయకత్వం వహిస్తున్న మాజీ ఆంధ్ర మంత్రులు రేపు ఉదయం కర్నూలులో సమావేశం కాబోతున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని తరఫున ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ తంగ్రదత్ యాదవ్ నేటి ఉదయం సంధ్యాల వద్దవున్న శ్రీ సుబ్బారెడ్డితో టెలిఫోనుద్వారా మాట్లాడారు.

చర్చలకు ప్రధాని సచివాలయం నుంచి ఆహ్వానం వచ్చిందన్న భావంతో శ్రీ సుబ్బారెడ్డి ఉన్నారని, కాని, ఆహ్వానం కాంగ్రెసీ అధ్యక్షునివద్ద నుంచి ఆయనకు వచ్చిందని మాజీమంత్రి శ్రీ బసిరెడ్డి తెలియజేశారు.

యాదవ్ టెలిఫోనుద్వారా శ్రీ బసిరెడ్డితో ఆంతరముందు మాట్లాడుతూ తాను మాజీ ఉపముఖ్యమంత్రిత కూడా, హోట్లాభిలాషి మిక చర్చలకు రావలసిందిని ఆహ్వానన్నట్టు చెప్పారని శ్రీ బసిరెడ్డి చెప్పారు తదుపరి శ్రీ బసిరెడ్డి ఈ సందర్భంగా శ్రీ సుబ్బారెడ్డితో టెలిఫోను ద్వారా మాట్లాడారు.

ఢిల్లీ రావలసిందిని ప్రధాని సచివాలయంనుంచి ఆహ్వానంవచ్చినట్టు చర్చలకు ఇతర రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించాలని తాను చెప్పినట్టు శ్రీ సుబ్బారెడ్డి తనకు చెప్పారని శ్రీ బసిరెడ్డి చెప్పారు.

తనకు తెలిసిన దాన్నిబట్టి, ఉన్న తన స్థాయిలో విస్తృత ప్రాతిపదికపై ప్రయోజనకరమైన చర్చలకు మార్గం సుగమం చేయడానికి కాంగ్రెసు అధ్యక్షునితో ప్రాథమిక చర్చలకు రావలసిందిని ఆహ్వానం వచ్చినట్లు శ్రీ సుబ్బారెడ్డికి వివరించినట్టు శ్రీ బసిరెడ్డి చెప్పారు.

టెలిఫోనుద్వారా వివరంగా చర్చించడానికి వీలుకానందున, రేపు ఉదయం కర్నూలులో సమావేశం ఎర్పాటు చేసినట్టు శ్రీ బసిరెడ్డి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అనంతపురం జిల్లాలో పర్యటించవలసిన శ్రీ సుబ్బారెడ్డి రేపటి సమావేశంలో పాల్గొనడానికి సంధ్యాలనుంచి కర్నూలు బయలుదేరి వెళ్తారని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఇక్కడి వున్న శ్రీ బసిరెడ్డి, మరి ముగ్గురు మాజీ మంత్రులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు, శ్రీ చల్లా సుబ్బారాయుడు శ్రీ మూర్తిరాజు నేటి రాత్రి కర్నూలు బయలుదేరి వెళ్తున్నారు.

చర్చలకు ఢిల్లీ వెళ్ళేటట్టు ఒప్పించడానికి తాను, ఇతరసహచరులు ప్రయత్నిస్తున్నామని శ్రీ బసిరెడ్డి చెప్పారు.

ప్రధాన మంత్రితో మినహా, అదికూడా విభజన సమస్యమీద మాత్రమే ఎవరితోనూ మాట్లాడనని శ్రీ సుబ్బారెడ్డి తరచుగా ప్రక

(మిగతా 3 వ పేజీలో)

బొమ్మ సముద్రం వద్ద ప్యాసెంజర్ రైలుప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 6—

చిత్తూరు జిల్లా బొమ్మసముద్రం సమీపంలో గత అర్ధరాత్రికి కొద్ది నిమిషాలు ముందుగా కట్పాడి—పాకాల ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పి పడిపోగా 37 మంది గాయపడినట్టు అధికార రీత్యా ఇక్కడకు వర్తమానం చేరింది.

ప్రమాదం జరిగిన చోట ఫిష్‌ప్లేట్లు తొలగింపబడినట్టు తమగొన్నారు.

గాయపడినవారిలో ఇంజను సిబ్బంది ముగ్గురితో సహా 11 మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన స్థలం చిత్తూరుకు 25 కిలోమీటర్ల దూరంలో వుంది.

గాయపడినవారిలో నల్గురిని పాకాల ఆస్పత్రిలోనూ, ఏడుగురిని పెల్లూరు ఆస్పత్రిలోనూ చేర్చారు.

28 మందికి ప్రమాద స్థలంలోనే ప్రథమ చికిత్సబేసి పంపారు. ప్రమాదానికి గురి అయిన వారిలో ఒక వృద్ధుడు, ఒక వృద్ధురాలి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ ప్రమాదంలో ఇంజన్, రెండు పెట్టెలు బోల్తాపడినవి.

బొమ్మనహాళ్ళివద్ద

అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ళి వద్ద నిన్న రాత్రి గుత్తి రైలు ఇంజన్ పట్టాలు తప్పింది రెండు వ్యాగనులు పట్టాలు తప్పినట్టు తెలుస్తున్నది.

ఈరెండు ప్రమాదాలు జరిగినట్టు తెలియగానే ఉన్నతాధికారులు సమావేశమై ఈ విషయాన్ని గురించి చర్చించారు. ఈ ప్రమాదాలవల్ల అధికారులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

బొమ్మ సముద్రంవద్ద ఫిష్‌ప్లేట్లు తొలగింపడం జరిగినందువల్ల అది విద్రోహక చర్యకావచ్చునని అధికారులు భావిస్తున్నారు.

(మిగతా 3 వ పేజీలో)

అంధ్రసేన అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 6— సినీ కళాకారులు ఆంధ్రోద్యమానికి పూర్తిగా తోడ్పడుతున్నందున, షూటింగులు ఒలిపివేసి ఉద్యమంలో పాల్గొనమని వారిని కోరవద్దని ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ మాదాల రవికి రామ్ నేడొక ప్రకటనలో ఆంధ్రసేన శాఖలకు విజ్ఞప్తి చేశారు.

వారికి తగిన సమయంలో సరలలో పాల్గొంటామని తెలియజేశారని, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ఇటీవల రెండు సభలలో పాల్గొనడమే కాకుండా, సినీకళాకారుల తరపున ఏన్. జి. ఓ. లకు, మెడికల్ అసోసియేషన్‌వారికి 1 2½ లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారని తెలియజేశారు.

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న ఉన్నతాధికార ప్రతినిధివర్గం ఫిబ్రవరి అయిదవ తేదీన కిన్నెరసాని జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు.

పార్లమెంటులో పలు వెలుపల సంయుక్త కృషి

ఆంధ్ర, తెలంగాణా ప్రత్యేకోద్యమాలకు చెందిన ఎం. పి. ల నిర్ణయం

ప్రతిపక్షంలో స్థానాలు కేటాయించవలసిందిగా లోకసభ, రాజ్యసభ సభాపతులకు ఆంధ్ర కాంగ్రెస్ ఎం.పిల లేఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 6— ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన ప్రత్యేక రాష్ట్రవాదులైన పార్లమెంటు సభ్యులు నేడిక్కడి సమావేశమై, ఆంధ్రప్రదేశ్ విభజనకోసం పార్లమెంటులోపల, వెలుపల సమైక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు.

ఈ సంయుక్త సమావేశానికి ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు పోరం అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

తెలంగాణాకు చెందిన ప్రత్యేకవాదులు ఎవమండుగురు ఎం.పి. లు, ఆంధ్రకు చెందిన ఎనమండుగురు కాంగ్రెస్ ఎం.పి.లు ఈ సమావేశానికి హాజరైనారు. తెలంగాణా ఎం.పి లు లోగడ ప్రజాసమితి టిక్కెట్టుపై ఎన్నికైనారు. పోతే అదే టిక్కెట్టుపై ఎన్నికైన మరి ఇద్దరు ఎం. పి. లు రాలేదు.

వీరిలో ఒకరైన శ్రీ జి. వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వంలో ఉపమంత్రిగా ఇటీవల ఓయమిటులైనారు.

రెండు వేర్వేరు రాష్ట్రాలు ఏర్పడాలని కోరుతూ పార్లమెంటు వద్దే సమావేశం లోనే అనధికార తీర్మానాలు ప్రవేశపెట్టడానికి నోటీసు యివ్వాలని ఎం.పి.లు నిర్ణయించారు. అలాగే విభజనను కోరుతూ వారు రాష్ట్రపతి ప్రసంగానికి వచ్చే అభినందన తీర్మానానికి సవరణలు కూడా ప్రతిపాదిస్తారు.

ఇతర రాష్ట్రాల వారికి విజ్ఞప్తి

రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల ప్రజలు మొదటి ఎం. పి.లు రాష్ట్ర విభజనను

(మిగతా 3 వ పేజీలో)

ఉమ్మడి కుటుంబంలో సహజీవనం కష్టమని తేలిపోయాక, అభిప్రాయభేదాలతో
కవిసివుండే కంటే, ఆత్మతృప్తితో విడిగా జీవించడమే మంచిది.
ఈప్రజాస్వామ్యయుగంలో కోట్లాదిసోదర ప్రజానీకంయొక్క కోరికను,
మనప్రజాప్రభుత్వం మన్నించడంన్యాయం. అటుతెలంగాణా సోదరులూ,
ఇటు ఆంధ్ర సోదరులూ "ప్రత్యేకరాష్ట్రం" అనే ఒకేలక్ష్యంకోసం
పోరాడుతూ ప్రాణాలను బలిదానం చేస్తున్నారు
ఆ అమరమూర్తులకునిండుమనసులతో శ్రద్ధాంజలులు
ఘటిస్తూ, వారికుటుంబాలకు సానుభూతిగా,
పదివేలరూపాయలు విరాళంగా అందజేశాం.

చలం తారద

1973 ఫిబ్రవరి 7 బుధవారం
శ్రీ వికారి నామ సంవత్సరం మాఘ శుద్ధ తదియ
తదియ: సా॥ 1-18 ఉత్తరాభాద్ర: రా॥ 7-52
వర్జ్యం: శేషం॥ ఉ॥ 7-21 వరకు

* * * *

1973 ఫిబ్రవరి 8 గురువారం
శ్రీ వికారి నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి
పంచమి: సా॥ 11-58 రేవతి: రా॥ 7-07
వర్జ్యం: ఉ॥ 7-29 నుంచి 9-02 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

"పునరాలోచన జరగాలి"

ఆంధ్ర ప్రాంతంలో విభజనోద్యమానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెసు మాజీ మంత్రులలో ముగ్గురిని చర్చల నిమిత్తం ఢిల్లీకి ఆహ్వానించిన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ఎందుకు పిలవనంపలేదు? ఆ మాజీ మంత్రులకు పెద్దగా శ్రీసుబ్బారెడ్డి వ్యవహరిస్తున్నప్పుడు ఆయనను విడిచిపుచ్చడం ఎందుకు జరిగింది?

ఇందుకు (విజయవాడకు చెందిన ఒక ఇంగ్లీష్ దినపత్రిక కథనం ప్రకారం) శ్రీ సుబ్బారెడ్డిని టెలిఫోనుద్వారా అందుకొనడం సాధ్యంకాకపోవడమే కారణం.

ఇందుకు (మద్రాసుకు చెందిన ఒక ఇంగ్లీష్ దినపత్రికలోని వార్త ప్రకారం) తన సహచరులను ఆహ్వానించినప్పుడు శ్రీ సుబ్బారెడ్డి ఎందుకు రాకపోరని కాంగ్రెసు అధ్యక్షుడు భావించడమే కారణం.

ఈ రెండు కారణాలలో ఏది నిజమో మనకు తెలియదు. నిన్న మేము వ్రాసినట్టు గట్టి ప్రయత్నం చేసివుంటే శ్రీ సుబ్బారెడ్డిని టెలిఫోను ద్వారా అందుకొనడం అసాధ్యమై వుండేదికాదు. పోతే, తనను పిలవకపోయినా, తన సహచరులను పిలిచినారన్న కారణాన శ్రీ సుబ్బారెడ్డి చర్చలకై బయలుదేరగలరని అనుకొనడం—ఇది జరిగివుంటే—విస్తుపోదగు విషయం.

ఏమైనా, శ్రీ సుబ్బారెడ్డినికూడా ఇప్పుడు ఆహ్వానించనున్నారట. అయితే, ఢిల్లీకి చర్చల నిమిత్తం వెళ్ళరాదన్న తమ నిర్ణయాన్ని మాజీ మంత్రులు మార్చుకోవాలి. నిర్నిబంధంగా అన్ని విషయాలను గురించి చర్చలకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం తమ సమ్మతిని తెలియజేస్తున్నప్పుడు మాజీ మంత్రులు ఏవో కొన్ని షరతులను పెట్టడం సముచితంకాబోదు. వారి లక్ష్యం ప్రత్యేకరాష్ట్ర సాధన. దాన్ని విడనాడితేనే చర్చలన్న షరతు వుంటే, చర్చలకు వెళ్ళడానికి వారు నిరాకరించవచ్చు. కాని, అట్టి షరతు లేనప్పుడు చర్చలకు వెళ్ళకపోవడం సమంజసం కాబోదు.

కాగా, ఈ మధ్య విభజనోద్యమ నాయకులను కొందరిని క్రొత్తగా అరెస్టుచేశారని, ఆంధ్ర ప్రాంతానికిచెందిన నల్గురు ఎం.పి.లకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇంటర్వ్యూ నిరాకరించారని మాజీ మంత్రులు చర్చలపట్ల తమ ప్రస్తుత వైముఖ్యానికి అదనపు కారణాలుగా పేర్కొంటున్నారు. నిజానికి, ఇవి కూడా అభ్యంతరాలుగా నిలవరాదు.

రాష్ట్ర విభజనను గురించిన ప్రకటనకు వీరు ఇదివరలో ఫిబ్రవరి అయిదవ తేదీని ఒక గడువుగా నిర్ణయించారు. ఈలోగా ప్రభుత్వం ప్రకటన జరగకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేయగలమని హెచ్చరించారు. ఈ పరిస్థితులలో ఏ ప్రభుత్వమైనా ఉద్యమం తీవ్రతరం కాకుండా తన జాగ్రత్తలను తాను తీసికొనక తప్పదు. భారత ప్రభుత్వం సరిగా ఈ పనే చేసింది. ఇందుకు దాన్ని నిందించడం, చర్చలకు నిరాకరించడానికి దీన్ని ఒక కారణంగా పేర్కొనడం భావ్యం కాబోదు.

ఇక నలుగురు ఎం.పి.లకు ప్రధాని ఇంటర్వ్యూ నిరాకరించడం వారిపట్ల కినుకతో కాదట. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీనుంచి వారు తమ రాజీనామాలను కాంగ్రెసు అధ్యక్షునికి పంపించినారు కాబట్టి ముందుగా ఆయనతో వారు చర్చలు జరపడం ఫలదాయకం కాగలదని ఆమె భావించిందట. అయితే, ఈ మాటలు అప్పుడే వారికి చెప్పి వుండవలసింది. పైగా, ఈ రోపుగా తెలంగాణా నాయకుడు శ్రీ చొక్కారావు 25 నిమిషాలపాటు ఇంటర్వ్యూ ఇచ్చి వుండవలసింది కాదు. ఎట్టి దురుద్దేశం లేకుండా జరిగినా, ఇటి సంఘటనలు కొన్ని దురభిప్రాయాలను కలిగించగల ప్రమాదం వున్నది.

ఏమైనా, ఈనాటి కొత్త పరిస్థితులదృష్ట్యా మాజీ మంత్రులు తమ నిర్ణయాన్ని గురించి పునరాలోచన జరపాలి. చర్చలకు ఢిల్లీకి వెళ్ళాలి. చర్చల ద్వారా తమ లక్ష్యసాధనకు వున్న ప్రతి సావకాశాన్ని—అది ఎంత స్వల్పమైనదైనా సరే—వినియోగించుకొనడం ప్రజోద్యమ నాయకులలో విజ్ఞుల ధర్మం.

చినగంజాం స్టేషను దగ్ధం

మరికొన్ని చోట్ల రైల్వే ఆస్తులపై ఉద్యమకారుల దాడులు

విజయవాడ, ఫిబ్రవరి 6— చినగంజాం స్టేషన్‌లో నేటి ఉదయం 11 గంటలకు 200 మంది ఆందోళనకారులు దాడిచేసి స్టేషన్ భవనానికి కిరసనాయిల్ పోసి నిప్పుపెట్టారు. వారు స్టేషన్ స్టోర్స్‌లోనికి వెళ్ళి కిరసనాయిల్ తీసుకున్నారు.

పరిణామంగా స్టేషన్ భవనం, స్టోర్స్ పూర్తిగా దగ్ధమైపోయాయి.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమకారులు నిన్న సాయంత్రం 7-30 గంటలకు గుడివాడ లెవెల్ క్రాసింగ్ గేట్ లిడ్డీ స్లీపర్లను తగులబెట్టారు.

కరిపురం స్టేషన్‌పై నిన్న రాత్రి 20 మంది విద్యార్థి ప్రదర్శకులు దాడిచేసి సిబ్బందిని బయటకు పంపివేసి, కిరసనాయిల్ పోసి తగులబెట్టారు.

పరిణామంగా స్టేషన్‌లోని ఫర్నిచర్, పత్రములు, రికార్డులు, గోడగడియారం కాలిపోయాయి. వారు టెలిఫోన్ రిసీవర్ కూడా ఎత్తుకుపోయారు. దాంతో కమ్యూనికేషన్లు విచ్ఛిన్నమయిపోయాయి. టికెట్ బుకింగ్ కూడా కొంతవరకు కాలిపోయింది. ఈ సంఘటన నిన్న రాత్రి 10-30 కు జరిగింది.

అనంతరపురం క్యాబిన్‌ను నేటి ఉదయం 11-30 కు ఆందోళనకారులు పూర్తిగా తగులబెట్టారు.

విజయవాడలో కాగడాల ఊరేగింపు

ఆంధ్ర ప్రజా సేవాసమితిదే

విజయవాడ, ఫిబ్రవరి 6— గత రాత్రి ఎనిమిది గంటలకు ఆంధ్ర ప్రజా సేవా సమితి ఆధ్వర్యాన సత్యనారాయణపురం నుంచి కాగడాల ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో 200 కాగడాలు వున్నాయి.

గాంధీనగరం, గివర్నర్‌పేట, మార్కాపురపేట, బందరురోడ్డు మీదుగా ఈ ఊరేగింపు వెళ్ళింది.

ఊరేగింపుకు శ్రీ విజయకుమార్, శ్రీ రామమోహన్‌రావు నాయకత్వం వహించారు.

ప్రజా సేవాసమితి సభ్యులు ఇటీవలి ప్రభుత్వ అరెస్టులను ఖండించారు.

వర్తకుల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 6— అంతరంగిక భద్రతా చట్టంక్రింద నేడు ప్రముఖంగా వర్తకులను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

ఆంధ్ర ప్రజావాహిని అధ్యక్షులు శ్రీ తల్లి వెంకట సాంబశివరావును నేటి ఉదయం 7.45 నిమిషాలకు పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ సత్యనారాయణ పట్టణ కార్యావరణ కార్యావరణ కమిటీకి సభ్యులు.

శ్రీ మురళీమోహన్ విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 6 — ఆంధ్ర న్యాయవాదుల కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ ఈ క్రింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రోద్యమం ఉత్పన్నాయిలో వుండగా కేంద్ర మంత్రి మండలిలో ఎవరికి అంగీకరించి, తమ వియోజకవర్గం ఓటర్లను, ఆంధ్రప్రజలను మోసగించిన శ్రీ కొత్త రఘురామయ్య చర్య గర్హనీయమైనది.

"భారత సైన్యాన్నంతటిని ఆంధ్రలో దించినా, ఆంధ్రోద్యమనాయకులందరిని నిర్బంధించినా ప్రధాని శ్రీమతి గాంధి చర్యలను తల్లులగిర్భంలో వున్న వారితోసహా యావదాంధ్రులు ఎదిరించగలరు.

గుజరాత్ ప్రభుత్వం వచ్చే రాబి సీజన్ పంచి గోధుమ బొకు వ్యాపారాన్ని స్వాధీనం చేసికొనడానికి నిశ్చయించినట్టు గాంధినగర్ వార్త.

విశాఖజిల్లా కలెక్టర్ ఘెరావ్‌కు ఆందోళనకారుల యత్నం

12 మంది మహిళలతో సహా 30మంది అరెస్టు: రైల్వే కార్యాలయాల ముందు పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 6— విశాఖపట్నంలో నిన్న జిల్లా కలెక్టర్‌ను, ఆయన సిబ్బందిని ఘెరావ్ చేయడానికి ఆందోళనకారులు యత్నించిన సందర్భంలో 12 మంది మహిళలతో సహా 30 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆందోళనకారులు కలెక్టర్‌పై అహింసాయిత్యం చేసినట్టు అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

అరెస్టు అయినవారిలో ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎం. ఎస్. శాస్త్రి, శ్రీ ఎన్. అచ్చిరాజు, శ్రీ కె. బలరామ్, శ్రీమతి ఎల్. సీతాదేవి ప్రభృతులున్నారు. వీరందరు జిల్లా కార్యావరణ సంఘం సభ్యులు. మేజస్ట్రేట్ వారిలో తొమ్మిది మందిని కోర్టు కస్టడీకి తీసుకొనవలసిందిగా ఆదేశించారు.

రైల్వేడివిజనల్ ఆఫీసుముందు 40 మంది అరెస్టు

రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయంముందు పికెటింగ్ చేసినందుకు 40 మందిని అరెస్టుచేశారు. అక్కడ పికెటింగ్ జరిపినవారికి శ్రీ బుర్రా సూర్యనారాయణ శాస్త్రి నాయకత్వం వహించారు. ఆ తర్వాత వారిని బెయిల్‌పై విడుదల చేశారు.

విశాఖపట్నం జిల్లాలో ఆరుగురి అరెస్టు

కడచిన రెండు రోజులుగా విశాఖపట్నంజిల్లాలో అంతరంగిక భద్రతా చట్టం కింద ఆరుగురినిఅరెస్టుచేశారు. అరెస్టుఅయిన వారిలో ఈ క్రింది వారు వున్నారు: శ్రీయుతులు పి. ఎస్. సి. బేగ్, వి. అనంతరావు (ఆంధ్ర సేన), పి. ఎస్. కృష్ణ (యూత్ లీగ్), డి. సీతారామమూర్తి, సీహెచ్. బంగారునాయుడు (భీమిలితాలూకా) ఎస్. భగీరథరావు (విద్యార్థి నాయకుడు.)

శ్రీ భగీరథరావు మినహా మిగిలిన అయిదుగురిని విశాఖపట్నం సెంట్రల్ జైలులో వుంచారు.

మెడికల్ విద్యార్థులచే క్యాంటీన్ నిర్వహణ

ఇక్కడ మెయిన్ రోడ్డులో మెడికల్ కాలేజివిద్యార్థులు నిర్వహిస్తున్న క్యాంటీన్‌కు ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు బి. షణ్ముఖేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ క్యాంటీన్‌పై వచ్చే లాభాలను ఉచిత వైద్య కేంద్రానికి విరాళంగా ఇస్తారు. అలేకాకుండా ఈ క్యాంటీన్‌లో తినవండారాల రర మిగతా హోటళ్ళకంటె తక్కువ. ఈక్యాంటీన్‌ను ప్రారంభించడానికి శ్రీయుతులు ఎం. సూర్యనారాయణరాజు, ఎం. వి. ఎస్. సత్యనారాయణమూర్తి, కె. శివశంకర్‌లు చొరవతీసుకొన్నారు.

ఈ సందర్భంలో వీరు మాట్లాడుతూ, తమతో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర విద్యార్థి యువజన పరిషత్తు

ప్రత్యేక ఆంధ్ర ఆందోళనను తీవ్రతరంచేయడానికి నిన్న ఇక్కడ ఆంధ్ర విద్యార్థి యువజన పరిషత్తు పేరుతో కొత్త సంస్థ ఆవిర్భవించింది. ఈ సంస్థ అధ్యక్షుడుగా శ్రీ వై. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా శ్రీ బి. సత్యనారాయణమూర్తి ఎన్నికైనారు.

ఈ పరిషత్తు సభ్యులు ముందుగా వివేకానంద కాలేజి, దొండపర్తి, న్యూకాలనీలలో జై ఆంధ్ర పతాకాలను ఆవిష్కరించారు.

ఆంధ్ర ఉద్యమానికి లారీ కంపెనీల మద్దతు

విశాఖపట్టణానికి చెందిన దాదాపు 25 లారీ కంపెనీలు నిన్న ఇక్కడ సమావేశమై, ప్రత్యేక ఆంధ్రోద్యమాన్ని బలపరచాలని నిర్ణయించారు.

ఒక ఊరేగింపు జరపడానికి మోటారు ట్రాన్సుపోర్టు ఉద్యోగులు, సిటీబస్సు అవరేటర్లు, కార్మికులు, యూనియన్ టాక్సీ యజమానులు, జిల్లాలో మూల గ్రామాలకు తిరిగే బస్సుల యజమానులు, ఆటో రిక్షా యజమానులతో సంప్రతింపులు జరపడానికి ఎకనామిక్ ట్రాన్సుపోర్టు సంస్థకు చెందిన శ్రీ వి. శంకరరావుకు ఈ సమావేశం అధికారమిచ్చింది. అయితే, ఆ ఊరేగింపు తేదీని నిర్ణయించలేదు.

ప్రత్యేక ఆంధ్ర ఆందోళనలో మోటార్ ట్రాన్స్‌పోర్టు నిర్వహించవలసిన పాత్ర గురించి జిల్లా కార్యావరణ సంఘం సభ్యుడు శ్రీ వై. శంకరరావు, ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ కె. ఎస్. శాస్త్రి, మాచ్‌బండ్ ప్రాజెక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ ఎం. ఎస్. మూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

గుడ్లవల్లేరులో సైకిల్ ర్యాలి

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 6— మొన్న కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఆంధ్ర ప్రజాసంఘం ఆధ్వర్యాన సుమారు అయిదువందల సైకిళ్ళతో బ్రహ్మాండమైన ఊరేగింపుతో గుడ్లవల్లేరులో బయలుదేరి కపులం, కడుమోలు, పామర్రు, అడ్డాడమీదుగా 'జై ఆంధ్ర' నినాదాలతో ప్రత్యేక ఆంధ్రను కోరుతూ తిరిగి గుడ్లవల్లేరు చేరినది.

ఆంధ్రరాష్ట్రసాధనకు ప్రత్యేకంగా పార్టీ

—డి.ఎమ్.కె. నాయకుని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 6— ఆంధ్రలోని కాంగ్రెస్ శాసన సభ్యులు, తదితర పార్టీల శాసన సభ్యులు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకు ఒక పార్టీగా ఏర్పడి తమ లక్ష్యాన్ని సాధించాలని, ప్రత్యేక రాష్ట్రావతరణ అనంతరం ఆ పార్టీని జాతీయ పార్టీగా రూపొందించుకొనవచ్చునని నేటి మధ్యాహ్నం ఇక్కడ మాంటిస్సోరీ ఆడిటోరియంలో జరిగిన బహిరంగసభలో డి.ఎం.కె. పార్లమెంటు గ్రూపు ఉపనాయకుడు శ్రీ జి. విశ్వనాథం సూచించారు.

సమావేశం పట్టణ కార్యావరణ సమితి ఆధ్వర్యాన జరిగింది. కన్వీనర్ శ్రీమల్లాది రాజగోపాల్ ముఖ్య అతిథికి స్వాగతంచెప్పి, ఆంధ్రోద్యమం ప్రారంభమయి పందరోజులుపైగా అయిందని, అయినా కేంద్రం ఒక నిర్ణయానికి రాలేకపోయిందని అన్నారు. ఆంధ్రుల ఏకైక లక్ష్యం ప్రత్యేకాంధ్రయేనని, ఈ విషయాన్ని తమిళనాడు పార్లమెంటు సభ్యులు తెలుసుకుని పార్లమెంటులో ఆందోళన చేయాలని కోరారు.

సమావేశానికి పట్టణ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ అధ్యక్షులు శ్రీ ఉప్పలపాటి వెంకటరత్నం అధ్యక్షతవహిస్తూ, ఆంధ్ర ఉద్యమం స్వార్థపరులు, మా స్వాములది కాదని, ముక్కోటి ఆంధ్రులదని ఆయన అన్నారు.

మృత వీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించాలని పలికులను కోరారు.

శ్రీ త్రివురనేని శివప్రసాదరావు ముఖ్య అతిథి శ్రీ విశ్వనాథంను పరిచయంచేసి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు.

స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి అనంతపద్మనాభరావు ఆంధ్ర ఉద్యమం వివరాలను ఆంగ్లంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ విశ్వనాథంకు తెలియచేస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం స్థంభించిపోయిందని, కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయని, బ్యాంకులు, పోస్టాఫీసు వారానికి రెండు సార్లు వాడ మాత్రంగా ప్రజల సౌకర్యార్థం పనిచేస్తున్నాయని అన్నారు.

ఎందుమాత్ర ప్రణాళికవల్ల ఆంధ్రులు రెండవ శ్రేణి పౌరులుగా నివసించవస్తోందని, అందువల్ల ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడం అవసరమని, అందుకు డి. ఎం. కె. కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ విశ్వనాథం ప్రసంగం

పార్లమెంటు సభ్యుడు శ్రీ విశ్వనాథం తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమం ముక్కోటి ఆంధ్రులకు సంబంధించిందని, కేంద్ర నాయకులు భావించినట్టుగా స్వార్థపరులదికాదని అన్నారు.

కొంతమంది ఆంధ్ర కాంగ్రెస్‌వాదులను మంత్రిమండలి సభ్యులుగా చేసినంత మాత్రాన ఉద్యమం సడలిపోదని, ఇప్పటికైనా ప్రధాని ఆంధ్రలో పర్యటించి యథార్థ విషయాలు తెలుసుకొని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయడం సముచితమైన పని అని అన్నారు.

1969 సంవత్సరంలో ముల్కీ ఆందోళన చెలరేగినప్పుడే ఆంధ్రులు విడిగా రాష్ట్రం ఏర్పాటుచేసికొనవలసి వుండవలసిందని. సమయం మించిపోయినా ఇప్పుడు ఆంధ్రులు ఏకోన్ముఖులు కావాలని ఆయన హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో భాగస్వాములుగావుండి అవమానాలుపొందుతూ, మిలిటరీ పరిపాలనలో మగ్గిపోవడం సముచితం కాదని అన్నారు. ఆంధ్ర పోలీసులపై విశ్వాసం లేకపోవడంవల్లనే సి. ఆర్. పి.ని, మిలిటరీని పిలిపించడం జరిగిందని అన్నారు.

ముల్కీ చట్టం విషయం ప్రస్తావించి, ముల్కీ బిల్లును ఇరు ప్రాంతాలకుచెందిన కాంగ్రెసుజాతీయ సభ్యులు, పార్లమెంటుసభ్యులు బయట వ్యతిరేకించారని, కాని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు ఏ ఒక్కరూ కిక్కురుమనకుండా అమోదించడం జరిగిందని అన్నారు. కాంగ్రెసు సభ్యుల సమావేశం ఏర్పాటుచేసి ఆంధ్రకు కూడా రీజనల్ కమిటీ పెడతామని. వెనుకబడిన ప్రాంతాలకు కూడా సహాయం చేయగలనని ఆమె సత్యచెప్పిందని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధి మాటలు నమ్మరాదని ఆమె మాటనమ్మి మోసపోయినవాడు శ్రీ నీలం సంజీవరెడ్డియే మాతో అన్నాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వదలివేసి, డి. ఎం. కె. పార్టీ నిలబెట్టిన శ్రీ గిరిని నెగ్గించడం జరిగిందని అన్నారు. ఆమె మాటలు ఎవ్వరూ విశ్వసించరాదని ఆయన హెచ్చరించారు.

తమ రాష్ట్రం ఏర్పడి 20 సంవత్సరాలు (మిగతా శివ కాలంలో)

బాంబు ప్రేలుడులో 13 మంది మృతి

హుల్లీ, ఫిబ్రవరి 6— నేట్రాన్ టీవిలో జరిగిన పెద్ద ప్రేలుడు ప్రమాదంలో మరణించిన పన్నెండు మంది శవాలను హోన్నవార్ తీసికొనివచ్చి, పోస్ట్‌మార్టమ్ జరిపిన తర్వాత వారి బంధువులకు అప్పగించారు.

క్రిందటి శుక్రవారం జరిగిన బాంబు ప్రేలుడులో 13 మంది మరణించారు. మరొకశవాన్ని తీసికొన్నే ప్రయత్నాన్ని విరమించారు.

శ్రీ కె. రఘురామయ్యకు తిరిగి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ

ఆ పదవిలో ఆయన సమర్థతను గుర్తింపు అని పరిశీలకుల భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— కేంద్ర మంత్రివర్గంలో శ్రీ కొత్త రఘురామయ్యకు తిరిగి పార్లమెంటరీ వ్యవహారాల శాఖను అప్పగించడానికి కారణం ఆయన ఆ పదవిని అత్యంత నేర్పుగా నిర్వహించగలరని ప్రధాని భావించడమేనని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తరచు ప్రతిపక్షాలతో సంప్రతింపులు జరుపవలసి వుంటుంది కాబట్టి, ఇట్టి చర్చలు జరపడంలో ఆయన సమర్థుడని ప్రధాని భావించడమేనని ఇక్కడ భావిస్తున్నారు.

శ్రీ దేవ్‌కాంత్ బరువాకు మంత్రివర్గంలో స్థానం కల్పించడాన్ని, అస్సాం రాష్ట్రానికి మంత్రివర్గంలో తగు ప్రాతినిధ్యం కల్పించడమని భావిస్తున్నారు.

అంతే గాకుండా అస్సాంలో పరిస్థితులు కూడా మెరుగు పడగలవని భావిస్తున్నారు.

శ్రీ భోలా పస్వాన్ శాస్త్రి

బీహార్‌లో వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను గుర్తించవలసిన అవసరం కలదని భావించి శ్రీ భోలా పస్వాన్ శాస్త్రికి మంత్రివర్గంలో స్థానం కల్పించినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

గూఢచారిశాఖలు కేంద్రమంత్రివర్గం సెక్రటేరియట్‌లో వుండవలసిన హోం మంత్రిత్వ శాఖకు లోబడవలె ఎన్నుపదాధ్యక్షులు లేవు. ఇప్పటివరకు ప్రధాని నిర్వహిస్తున్న ఈ శాఖను ఇప్పుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌కు అప్పగించారు.

మంత్రివర్గం పునర్నిర్మాణంలో ముఖ్యమైన మార్పు శ్రీ రఘునాథరెడ్డిని కంపెనీ వ్యవహారాల శాఖనుంచి తొలగించి, కార్మిక శాఖ అప్పగించడం. తమకు సంబంధించిన సమాచారంగా వామపక్ష పత్రికలకు తెలియజేస్తున్నట్టు పలువురు పారిశ్రామికులు విరసన తెలిపిన కారణంగా ఆయనను ఆ శాఖను తప్పించినట్టు ఇక్కడ భావిస్తున్నారు. ఈ చర్య పారిశ్రామికులకు కొంత ఉపశమనం కలిగించవచ్చు.

స్టేట్ మంత్రి పదవికి శ్రీ యాదవ్ తిరస్కృతి

స్టేట్ మంత్రిగా చేరడానికి శ్రీ యాదవ్ తిరస్కరించినట్టు తెలుస్తున్నది. అలా చేరితే తనకుగల రాజకీయ ప్రాముఖ్యం తగ్గిపోగలదని. అంతేకాకుండా వామపక్ష మిత్రులు కార్యదర్శి పదవిలోనే కొనసాగాలని భావిస్తున్నారని, అందువల్లనే ఆయన మంత్రి పదవిలో చేరలేదని అనుకుంటున్నారు.

శ్రీ రఘునాథరెడ్డి శాఖను మార్చడం పార్టీలో వామపక్ష శక్తులను ఎక్కడ వుంచాలో అక్కడే వుంచాలని ప్రధాని భావించడమేనని కూడా అనుకుంటున్నారు.

జనవాక్యం

"యూనివర్శిటీ సిబ్బందికూడా ఆంధ్రోద్యమాన్ని బలపరచాలి"

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు మునెన్నడు లేని తీవ్ర పరిస్థితి ఏర్పడింది. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో కాని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి వేర్పాటుకు ఆందోళన జరిగినప్పుడు కాని. విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపించాలని ఆందోళన జరిగినప్పుడుకాని ఇట్టి పరిస్థితి ఏర్పడలేదు.

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అనేది దాదాపుగా లేదు. ఈ విపరీత పరిస్థితికి పూర్తి బాధ్యత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాదు. ఇందుకు బాధ్యత శాసనసభ్యులదే. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి వారు ఎన్నడు ప్రయత్నించలేదు. తమ బాధ్యతలను వ్రక్కకు నెట్టి పదే పదే ఢిల్లీ వెళ్ళి ప్రధాని తీర్పును అర్థించారు. ఆంధ్రదేశానికి మదురంగా వున్న ఢిల్లీలోనే వుండి ఎం. పి. లలోను, శాసనసభ్యులలోను పెక్కుసార్లు సంప్రతింపులు జరిపి, చాల ఆలస్యం జరిగిన తర్వాత ప్రధాని తన "పథకాన్ని" ప్రకటించారు.

రాజకీయవేత్తలు చిత్తశుద్ధి కలవారైతే, ప్రధానికి విరోధులైతే ప్రధాని పథకం ప్రస్తుత పరిస్థితులలో ఉత్తమమైనదని ప్రజలకు నచ్చచెప్పి వుండవలసింది. అయితే, వారు అటువంటి ప్రయత్నం ఏదీ చేయలేదు. ఇప్పుడు ప్రజలు రాష్ట్ర విభజనతప్ప తమని ఏదీ సంతృప్తి పరచజాలదని స్పష్టంచేస్తున్నారు. తాము ప్రజాప్రతినిధులుగా కొనసాగాలని అభిలషిస్తే, శాసనసభ్యులు, ఎం.పి.లు ఏకగ్రీవంగా ప్రత్యేకరాష్ట్రంకోసం పనిచేయాలి.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించడంవల్ల జరిగే హాని ఏమీ వుండబోదు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో కూడా ప్రజలు విభజనను కోరవచ్చు. అయినా, జరిగే హాని వుండబోదు. విశాలాంధ్ర పౌరులకు, సమాజంలో అణగారిన ప్రజలకు, పట్టణంలోని కార్మికులకు, గ్రామాలలో భూమి లేని కార్మికులకు ఎట్టి ప్రయోజనాన్ని చేకూర్చలేకపోయింది.

సోషలిస్టు చర్యలను అమలుజరపకపోతే ప్రత్యేక రాష్ట్రం వచ్చినా సమాజంలో వెనుకబడిన తరగతులకు ప్రయోజనం వుండబోదు. అయితే, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అధిక సంఖ్యాకులు రాష్ట్ర విభజనను కోరుతున్నారు. విభజన ఉద్యమాన్ని భూ సంస్కరణలవల్లనైనా తన్ని భూస్వాములు ప్రారంభించారని, దానికి నాయకత్వం వహిస్తున్నారని చెప్పడం హాస్యాస్పదం. ఇది విద్యార్థులు, ప్రభుత్వోద్యోగులు, డాక్టర్లు, న్యాయవాదులు, రాజకీయ చైతన్యంగల మధ్యతరగతిలో తక్కువ ఆదాయాలు కలవారి (లోయర్ మిడిల్ క్లాస్) ఉద్యమం. ఈ ఉద్యమానికి ప్రజాదారణ కలదనడంలో ఎట్టి సందేహం లేదు.

నా మిత్రుడు డాక్టర్ పి. వి. జి. రాజు క్లైమాక్స్ సూచించగా, డాక్టర్ సంజీవరెడ్డి శాసనసభ్యులు శాసన సౌండలి సభ్యులు హైదరాబాద్‌లో అసెంబ్లీ భవనం అవరణలో సమావేశమై, తమ తమ వియోజకవర్గాల ప్రజల అభిమతానికి అనుగుణంగా మెజారిటీ ద్వారా నిర్ణయం గైకొనాలని సూచించారని ఆయన అన్నారు. డాక్టర్ సంజీవరెడ్డి సూచన అవరణయోగ్యంగానే వుంది.

తాము వేరుగా వుండకుండా ఇతర విద్యావేత్తలతో పాటు యూనివర్శిటీ సిబ్బంది కూడా ఈ ప్రజాఉద్యమానికి తమ మద్దతును బాహాటంగా ప్రకటించగలదని నేను ఆశిస్తున్నాను. పోలీసుల అమానుష చర్యలను ఖండించాలని, అదే విధంగా ఆస్తులను ధ్వంసంచేయడాన్ని కూడా ఖండించగలరని ఆశిస్తున్నాను.

ప్రొఫెసర్ కె. సచ్చిదానందమూర్తి,
విశాఖపట్టణం.

"మంత్రివర్గంలో శ్రీ రఘురామయ్య చేరడం దురదృష్టకరం"

—ఆంధ్ర కాంగ్రెసు నాయకుల విమర్శ

విశాఖపట్నం, ఫిబ్రవరి 6— మొత్తం ఆంధ్రప్రాంతం పెద్ద సంక్షోభంలో వుండగా శ్రీ కొత్త రఘురామయ్య కేంద్ర మంత్రివర్గంలో చేరడంవల్ల రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు విరసన తెలిపారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి ఆంధ్రప్రదేశ్ విభజన ఒక్కటే మార్గమని ఆయన పునరుద్ఘాటించారు.

ఇక్కడ చికిత్స పొందుతున్న శ్రీ సుబ్బారావు పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రపతి పాలన విధించడంవల్ల పరిస్థితి మెరుగుపడక పోగా మరింత అధ్వాన్నమైనదని ఆయన అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు సమస్యను గురించి చర్చించగలమని కేంద్ర నాయకులు స్పష్టమైన హామీ నివ్వకుండా కేంద్ర నాయకులతో చర్చలకు అంగీకరించరాదన్న ఆంధ్ర కాంగ్రెసు నాయకుల నిర్ణయంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు.

శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు విమర్శ

మొత్తం ఆంధ్రప్రాంతం అగ్నిజ్వాలలలో వుండగా శ్రీ కొత్త రఘురామయ్య కేంద్ర వర్గంలో చేరడం విచారకరమని ఆంధ్ర కాంగ్రెసు కార్యావరణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు పేర్కొన్నారు.

ఆయన నిన్న హైదరాబాద్‌లో ఒక ప్రకటన చేస్త

కర్నూలుకు బసిరెడ్డి పయనం

(1 వ పేజీ తరువాయి)

టించినందున ప్రస్తుత దశలో శ్రీ సుబ్బారెడ్డి సమ్మతించేది, లేదో చెప్పజాలం కష్టం.

ఏ ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యూదవ్ నంద్యాలకు ప్రధాని నివాలయం నుంచి ట్రంక్ కాల్ చేసినట్లు, అందువల్ల శ్రీ సుబ్బారెడ్డికి ఆ అభిప్రాయం కలిగి వుంటుందని విశ్వసిస్తున్నారు.

నంద్యాలలో శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

నంద్యాల, ఫిబ్రవరి 6— ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనపై చర్చలకు ఢిల్లీ రావలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్నరాత్రి మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని ఆహ్వానించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంతరంగిక కార్యదర్శి గత రాత్రి శ్రీ వి.వి సుబ్బారెడ్డికి టెలిఫోను చేసి ఆయనతో ప్రధాని చర్చలు జరపాలని కోరుతున్నారని చెప్పారు.

దానికి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి సమాధానమిస్తూ ఆమె తనతో మాత్రమే చర్చలు జరపాలని భావిస్తే తన సహచరులతో సంప్రతింపులు జరపడానికి రెండు రోజులు వ్యవధికావాలని, అలాగాకుండా తన సహచరులతో కూడా చర్చలకు ఆమె సిద్ధమైతే చర్చలకు త్వరలోనే తేదీ తెలియజేయగలని శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిచ్చారు.

అయితే, చర్చలకు ముందుగా సి. ఆర్. పి. ని ఉపసంహరించుకోవాలని, కాల్పులపై న్యాయ విచారణ జరపాలని, డిటెన్యూలను విడుదలచేయాలని కూడా శ్రీ వి. వి. సుబ్బారెడ్డి కోరారు.

అయితే, ఈ విషయాలను ప్రధానితో సంప్రతించి తిరిగి ఈ సాయంత్రం టెలిఫోను చేయగలనని శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి ప్రధాని కార్యదర్శి చెప్పారు.

శ్రీ వి.వి. సుబ్బారెడ్డి ఒక బహిరంగ సభలో ప్రసంగించడానికి విన్న ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు కాకినాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కేంద్ర కార్యాచరణ సమితి ఇచ్చిన గడువు విన్నటితో ముగిసింది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆహ్వానం

ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం చర్చలకు ఆహ్వానించినట్టు పి.టి.ఐ వార్తా సంస్థ తెలియజేసింది.

ప్రస్తుతం ఇక్కడ వున్న ఆయన సహచర కార్యాచరణ సమితి సభ్యులతో నేటి రాత్రి కర్నూలు బయలుదేరి వెళ్తున్నాడు. వారు రేపు ఉదయం శ్రీ రెడ్డిని కలుసుకొని సంప్రతింపులు జరుపుతారు.

శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి ఆహ్వానాన్ని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర జిత్ యాదవ్ గత రాత్రి టెలిఫోనుద్వారా తెలియచేశారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తుతం నంద్యాలలో వున్నాడు.

విజయవాడలోని జైస్ మిషన్ సొసైటీ ఆధ్వర్యాన ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతూ జరిగిన ఊరేగింపు

రెండవరోజు కూడా ఆంధ్ర రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం

యంత్రాలలోపం, ఉద్యోగుల సమ్మెకారణంగా

హైదరాబాద్, ఫిబ్రవరి 6— కొత్తగూడెం, రామగుండంలో జనరేటర్ యంత్రాలలోపం, విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన 16 వేలమంది తెలంగాణా ఉద్యోగుల సమ్మె కారణంగా నేడు రెండవరోజు కూడ ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

మల్కీ నిబంధనలు అమలుపరచాలని కోరుతూ తెలంగాణా ఉద్యోగులు సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

నగరంలో కొన్ని ప్రాంతాలకు సైన్యం సహాయంతో జనరేటర్లు ద్వారా విద్యుత్ సరఫరాచేయడానికి ప్రయత్నాలు జరుగుతుండగా, తెలంగాణా ప్రాంతంలోని పెద్దపెద్ద జిల్లాలు, పట్టణాలు అంధకారంలోనే వుండిపోయాయి.

వరంగల్లులో నీటి సరఫరాకు అంతరాయం కలిగినట్లు వార్తలుఅందుతున్నాయి. పరిశ్రమలు, ఇలెక్యూషేన్లు, విద్యుచ్ఛక్తి కొరతవల్ల తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నాయి.

విద్యుత్ కొరత కారణంగా నికిందరాబాద్ డివిజన్‌లో నీటి సరఫరాను రోజుకు రెండు గంటలకు పరిమితం చేసినట్టు నగర నీటి సరఫరా అధికారులు నేడు ప్రకటించారు.

కిరోసిన్, క్యాండిల్ దుకాణాల ఎదుట ప్రజలుప్రొడవైన క్యూలలో నిలుచుని వుండడంనగరంలో కన్పిస్తున్నది. విన్న ఈదుకాణాల వారికి వండుగా వుంది.

నేటి మధ్యాహ్నం విద్యుత్ సరఫరా తిరిగి మొదలైంది.

కొత్తగూడెం, రామగుండం, విజాం సాగర్, హుస్సేన్‌సాగర్, యర్రగడ్డలలో గల విద్యుదుత్పాదక కేంద్రాలకు తాళాలు వేసినట్టు ఉద్యోగుల ప్రతినిధి ఒకరు అన్నారు.

ఎం.పి.ల నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

కోరుతున్న దృష్ట్యా తమ కోరికకు మద్దతు ఇవ్వవలసిందిగా ఎం.పి.లు వయుక్తంగా వివిధ రాష్ట్రాలలోని ఎం. పి. లకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ఉద్యమాన్ని అణచివేసేందుకు రాష్ట్రంలో జరుగుతున్న "విపక్షణా రహిత మైన కాల్పుల"ను, ఇతర "అత్యాచారాలను ఎం. పి.ల సంయుక్త సమావేశం ఖండించింది.

పై వ్యాన్ని. సి. ఆర్. పి.ని వెంటనే ఆంధ్ర, తెంగాణాల నుంచి ఉపసంహరించుకోవాలని కోరింది.

ఉభయ ప్రాంతాల ప్రజల తీవ్ర మనోభావాలను ప్రస్తుతస్థితే సమావేశం, హింసాపద్ధతులకు దిగవలదని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తిచేసింది.

ఉభయ ప్రాంతాల ఎం.పి.ల వచ్చే సమావేశం ఫిబ్రవరి 18వ ఢిల్లీలో జరుగుతున్నది.

రాష్ట్ర విభజన లక్ష్యం నెరవేరేవరకు అన్ని రకాల అధికార ఉత్సవాలను బహిష్కరించాలని సమావేశం నిర్ణయించింది.

అంతకుముందు తెలంగాణా ఎం.పి.లు ఉదయం సమావేశమై, ఉభయ ప్రాంతాలలో పరిస్థితిని సమీక్షించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామాలు యిచ్చి వాటిని కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కు పంపాలని స్థూలంగా అభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఈ విషయమై తుది నిర్ణయం ఫిబ్రవరి 13 న జరిగే తెలంగాణా కాంగ్రెస్ ఫోరం కార్యవర్గం సమావేశంలో తీసుకొంటారు.

నేటి సమావేశానికి హాజరైన తెలంగాణా ఎం. పి.లు శ్రీయుతులు ఎస్. వి. గిరి, రామకృష్ణారెడ్డి, భీష్మదేవ్, ఎం సత్యనారాయణరావు, మరి భారుస్, జె రామేశ్వరరావు, జి ఎస్. మేల్కోట్.

ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఎం. పి. లకు సీటు

ఇటీవల కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాలు చేసి పార్టీ ప్రెసిడెంట్‌కు రాజీనామాలేఖలు పంపిన 17మంది ఆంధ్రప్రాంతం కాంగ్రెస్ ఎం. పి. లు. పార్లమెంటులో ప్రతిపక్షస్థానాలలో తాము కూర్చొనాలని విజ్ఞప్తి యించారు.

ప్రత్యేకాంధ్ర ఏర్పాటు చేయాలన్న ప్రజల కోరికను సాధించే దృష్ట్యా తామీ నిర్ణయం చేసినట్లు పేడిక్కడి శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, మరి ముగ్గురు ఎం. పి.లు పత్రికల వారికి తెలిపారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎనమండుగురు ఎం పి.ల సమావేశంలో సదీ నిర్ణయం తీసుకొన్నారు.

ఈరోజు సమావేశానికి రాజాలని ఇతర ఎం. పి. లను కాంటాక్టుచేసి, పై నిర్ణయానుసారం లోకసభ్యస్పీకర్‌కు, రాజ్యసభ అధ్యక్షులకి లాంఛనంగా లేఖలు పంపాలని నిర్ణయించారు.

పార్టీకి రాజీనామా యిచ్చిన ఎం. పి లు ఫిబ్రవరి 18 న తిరిగి సమావేశమవనున్నారని, శ్రీ సుబ్బారెడ్డి నాయకత్వాన ఎర్పడిన రాష్ట్ర కార్యాచరణ సంఘంతో సన్నిహిత సంధానం నెరపేఉద్దేశంతో ఈ పని జరగాలని శ్రీ సూర్యనారాయణ తెలిపారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తరువాత దాదాపుదైన నిర్బంధవిధానం, వివక్షారహితమైన అరెస్టుల వల్ల ఎం.పి లు విచ్ఛలవిడి, పోరాటం వ్యక్తంచేశారు.

ఈ పైబరిపి కేంద్రం విధివాదాలపి, తప్పుడు ప్రచారానికి పోరాటమే వారు అన్నారు.

రైలు ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

చిత్తూరుజిల్లాలోని బొమ్మ సముద్రం సమీపంలో జరిగిన ప్యాసింజరు రైలు ప్రమాదానికి కారణం 'విచ్ఛిన్నచర్య' అని అనుమానిస్తున్నట్టు గవర్నరు సహాయకార్యదర్శి శ్రీ హెచ్. సి శరిన్ నేడు తెలియజేశారు.

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తమిళనాడు నుంచి పోలీసు జాగిలాన్ని అక్కడకు పంపించినట్టు ఆ సంఘటన కారణాలపై సీనియర్ స్పెషల్ బ్రాంచి ఆఫీసర్ ప్రత్యేక బృందం దర్యాప్తు జరుపుతున్నదని ఆయన చెప్పారు.

బస్సును గోదావరి జిల్లాలోని భీమవరం వద్ద పైలేట్రిడ్డిని విన్న ప్రేల్చివేయడానికి చేసిన ప్రయత్నాన్ని, ఆ సమయంలో అక్కడ వున్న పోలీసులు విఫలం చేశారని, ఆ సందర్భంగా 13 మందిని అరెస్టు చేసినట్టు శ్రీ శరిన్ చెప్పారు.

రైల్వే స్టేషన్లను, క్యాబిన్లను దగ్ధం చేస్తున్న వాస్తవం దృష్ట్యా ఆందోళనకారులు ఇప్పుడు వంతెనలు, రైలు మార్గంపై దాడులు చేసే ఎత్తుగడలకు దిగారా? అని అడిగిన ప్రశ్నకు స్లీపర్లు తగులబెట్టడం, ఫిష్‌ప్లేట్లు తొలగించడం వంటి చర్యలు ఇంతకుముందురూడా జరిగాయని అయితే ప్యాసింజరు, గూడ్సురైళ్ళ వద్ద గొడ్డే చర్యలను తాను అర్థం చేసుకోలేక పోతున్నానని ఆయన అన్నారు.

అటువంటి చర్యలను అరికట్టడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకొంటామని శ్రీ శరిన్ హామీ ఇచ్చారు.

రైలు ప్రమాదాలు మినహాయిస్తే, మొత్తంమీద రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి అదుపులో వుందని ఆయన చెప్పారు.

జనవరి 28 వ తేదీ తరువాత పోలీసు కాల్పులలో చనిపోవడం, గాయపడడం వంటి సంఘటనలు జరగలేదని పరిస్థితి గమనిస్తూ, శాంతి భద్రతలను కాపాడడానికి అవసరమైన చర్యలన్నింటిని ప్రభుత్వం తీసుకొంటుందని శ్రీ శరిన్ చెప్పారు.

దక్షిణ రైల్వే ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 6— దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు, ఇతర రైల్వే ఉన్నతాధికారులతో కలసి ఆ రైలు ప్రమాదం జరిగిన చోటుకి వెళ్ళారు.

గాయపడిన వారికి రైల్వే అధికారులు తాత్కాలిక సహాయం చేశారని దక్షిణ రైల్వే ప్రకటనలో తెలియజేశారు.

తెలంగాణాలో టీచర్ల సమ్మె

16 నుంచి 19వ తేదీ వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 6— ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ప్రాథమిక పాఠశాలల నుంచి కళాశాలల స్థాయివరకు గల ఉపాధ్యాయులు ఈ నెల 16 వ తేదీనుంచి 19 వ తేదీవరకు సమ్మె చేస్తారని తెలంగాణా ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘపు ప్రెసిడియం సభ్యులు నేడు ఒక ప్రకటన చేశారు.

సంఘపు కార్యవర్గ సభ్యులు విన్న ఇక్కడ సమావేశమై నిర్ణయం తీసుకోవడంతోబాటు 12 వ తేదీనకూడా ఒకరోజు నిరాహారదీక్ష చేయాలని నిశ్చయించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉపాధ్యాయులసంఘం కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమై తెలంగాణా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉపాధ్యాయ సంఘం పేరిట సూతన సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.

శ్రీ ఎం. ఎస్. అన్వారీ అధ్యక్షతన ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేశారు.

తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం యిచ్చిన పిలుపును ఈ సంఘం ఆమోదించింది.

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘం సభ్యులు మొన్న ఇక్కడ శ్రీ వి. ఓదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో 16 వ తేదీ నుంచి నెలాఖరువరకు సమ్మె చేయడానికి నిశ్చయించారు.

నిజాం కాలేజి విద్యార్థిసంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ బాలి పోచయ్య నేడు చేసిన ఒక ప్రకటనలో విద్యార్థులు నిరాహారదీక్షలో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ వాదుల పోరం కార్యదర్శి శ్రీ కె. వి. కేశవులు చేసిన విజ్ఞప్తి విద్యార్థులను పెడత్రోవ పట్టించడమే కాగలదని విమర్శించారు.

శ్రీ కేశవులు 20 వ తేదీన చేసిన ఒక ప్రకటనలో ఉద్యమం రాజకీయవాదుల మధ్యనే పరిమితమై ఉంటుందని చెప్పిన విషయాన్ని శ్రీ బాలి పోచయ్య జ్ఞప్తికి తెచ్చారు.

ప్రత్యేకాంధ్రను కోరుతూ బ్రాహ్మణతర్లలో ఊరేగింపు

బ్రాహ్మణతర్ల, ఫిబ్రవరి 6— శ్రీకాకుళం జిల్లాకు చెందిన బ్రాహ్మణతర్ల గ్రామంలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రానికి మద్దతుగా బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

శ్రీయుతులు ఆర్. చంద్రశేఖరం, పి. మోహనరావు, ఎల్. పాపారావు నాయకత్వంలో ఈ ఊరేగింపు జరిగింది.

35 రోజులనుంచి రిలే నిరాహారదీక్షలు

ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ, కడచిన 35 రోజుల నుంచి రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. 35వ జట్టులో గ్రామ సర్పంచ్ డాక్టర్ దంతం దండాశి, మాజీ సర్పంచ్ శ్రీ ధోన గణపతి, శ్రీ ఇమ్మడి రామమూర్తి, తంగుడు రామారావు పాల్గొన్నారు.

విజయనగరంలో కొత్త పోస్టల్ డివిజన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 6— విజయనగరం కేంద్ర స్థానంగా ఒక కొత్త పోస్టల్ డివిజన్‌ను విజయనగరం పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ జి. గోపాలస్వామి నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవంచేశారు.

విశాఖపట్నం ఆఫీసులో పనిభారం ఎక్కువ అవడం వల్ల ఈ కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం కల్గింది.

శ్రీ కృష్ణమూర్తి ఈ ఆఫీసుకు మేనేజరుగా వుంటారు.

పాడ్రేవులో ఊరేగింపు

ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ పాడ్రేవులో గిరిజనులు, శ్రీలతో సహా నాలుగు వేలమంది పెద్ద ఊరేగింపు జరిపినట్టు కాసనప్రభువుడు శ్రీ టి.చిట్టి నాయుడు తెలియ జేశారు.

రాజధానిలో ఎ.ఐ.ఆర్. వద్ద పికెటింగ్

హైదరాబాద్‌లో కొందరు యువకుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 6— తెలంగాణా ప్రజాసమితి, కేంద్ర కార్యాచరణ సమితి నిర్ణయం ప్రకారం నేడు కొందరు యువకులు విద్యార్థులు ఇక్కడ ఆకాశవాణి కేంద్రం ముందు పికెటింగ్ చేసి అరెస్టు అయ్యారు.

పికెటింగుకు ముందు సమితి అధ్యక్షుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణాలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగు జరపడానికి నిశ్చయించినట్టు తెలియచేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచించిన పరిశీలించిన తరువాత రాష్ట్ర విభజన మినహా గత్యంతరం లేదనే అభిప్రాయం కలుగుతున్నట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణరెడ్డి నేడు ఒక ప్రకటనచేశారు.

ఇండియా జట్టుచే నాలుగు వికెట్ల నష్టానికి 250 పరుగులు

బొంబాయిలో జరుగుతున్న ఆఖరి క్రికెట్ టెస్ట్ పోటీలో

బొంబాయి, ఫిబ్రవరి 6— ఇండియా, ఇంగ్లండ్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న అయిదవ క్రికెట్ టెస్టుపోటీలో ఇండియా నేడు ఆట ముగిసేసమయానికి నాల్గవికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. నాలు వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది.

శుక్రవారంనాడు శృంగవరపుకోటలో ఉద్రిక్త పరిస్థితి

పోలీసు స్టేషన్‌పై ప్రదర్శకులచే రాళ్ళు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 6 — ప్రత్యేకాంధ్ర ఆందోళనకారులు కడచిన శుక్రవారంనాడు ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో గల శృంగవరపుకోట పోలీసు స్టేషన్‌పై దాడిచేయగా, మహోద్రిక్త పరిస్థితి ఏర్పడిందికాని సబ్ కలెక్టర్ తొక్కిసలాట వల్ల దుర్ఘటనలు జరుగకుండా తప్పిపోయింది.

శుక్రవారం రాత్రి ఏడు గంటలనుంచి ఎది గంటలవరకు పోలీసు స్టేషన్, తాలూకా ఫీసులపై ఆందోళనకారులు రాళ్ళు విసిరారు.

పోలీసులు లాఠీఛార్జి చేసినా ఆందోళనకారులు వెనుకడుగు వేయలేదు. ఈ సంగతి సబ్‌కలెక్టర్ శ్రీ బాబు తెలుసుకుని సాయుధ పోలీసులతో హుటాహుటిగా వెళ్ళి హెచ్చరించారు.

రాళ్ళ విసరివేతలో సబ్ కలెక్టర్, తహసీల్దార్, పదిమంది పోలీసులకు దెబ్బలు తగిలినాయి.

శ్రీ బాబు ఆందోళనకారుల ప్రతినిధులతో చర్చలు జరిపి ప్రశాంతపరచడంతో ప్రదర్శకులు వెళ్ళిపోయారు.

చందాలు వద్దని విజయవాడ ఆటోసేన విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 6— స్థానిక 'ఆటోసేన'వారు ఈకింది విధంగా ప్రకటించారు:

"దేశ సేవాసక్తితో "ఆటోసేన" సంస్థాపించిన సంగతి అందరికీతెలిసిందే. మేము స్థాపించిన ఈ సంస్థపేర చందాలకొరకు కాని, బాడ్జీలు, జండాలు మొదలైనవి అమ్మడానికికాని ఎవరు వచ్చినప్పటికి ప్రజలు వారిని ప్రోత్సహించవలదు. ఒక్క పైసా కూడా వారికి ఇవ్వవద్దు. "ఆటోసేన"వారి కార్యక్రమాన్ని త్వరలోనేతెలియచేస్తాం."

'ప్రాణాలు పోయినా సరే ప్రత్యేక రాష్ట్రం సాధిస్తాం'

గుంటూరుజిల్లా విద్యార్థి కార్యాచరణ సంఘం సభ్యుల హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 5 — గుంటూరు జిల్లా విద్యార్థి కార్యాచరణ సంఘ సభ్యులు యస్ రత్నరాజు, ఈక్రింది ప్రకటన చేశారు.

శాంతి భద్రతలకోసం రాష్ట్రపతిపాలన అమలులో అసెంబ్లీ రద్దు కాకపోవడాన్ని, మరోప్రక్క విధ్వంస శక్తుల నరికట్టకుండా, ఆశక్తులనుఅంధ్రోద్యమాన్ని దెబ్బతీయడానికే పురికొల్పుతాన్ని ప్రజలు, విద్యార్థులుగుర్తించి తగిన పాఠం నేర్పుతారని హెచ్చరిస్తున్నాం ప్రత్యేకఆంధ్రను ప్రకటించడంలో డాప్యం చేయడంవల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు, ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుందేకాని. ఉద్యమం లాఠీఛార్జీలవల్ల విద్యార్థుల, అరెస్టులవల్ల ఆగిపోదని, ఇంకా ఉద్యమంపోతుందనికూడా హెచ్చరిస్తున్నాం. యస్.జి.పోల్ ఆర్గానలకు జోహారు అర్పిస్తున్నాము.

రేపల్లెలో జరిపిన లాఠీఛార్జీని, అమానుష చర్యలను రెచ్చగొట్టుతున్న ప్రభుత్వ దమననీతి విరసిస్తున్నాము.

ముక్కోటి ఆంధ్రులు ముక్తకంఠంతో యేకోన్ముఖంగా, ఉద్యమాన్ని యింకా ఉధృతం చేస్తున్న ఈ సమయంలో కొన్ని పార్టీల, వర్గాల వైఖరులను విరసిస్తూ, హెచ్చరిక చేస్తున్నాం.

ప్రభుత్వపు "పదవిని, పాలించే" పద్ధతిని మేము తీవ్రంగా విరసిస్తున్నాం-అంధ్రుల ఆత్మాభిమానానికి సవాలు అయిన రాష్ట్రాన్ని ప్రాణత్యాగం చేసి అయినా సాధించుకొంటాం.

నాయకుల వైఖరిపట్ల తీవ్ర నిరసన

విద్యార్థి నాయకులు శ్రీ డి. జె. ప్రకాష్ ఇలా తెలియజేస్తున్నారు.

మూడు మాసాలుగా సాగిస్తున్న ఈ ప్రజా ఉద్యమంలో విద్యార్థులు విద్యా విషయకంగానూ, ఎన్. జి. ఓ.లు కుటుంబ భారంతోను ఎన్నో కష్టాలకు గురైయారనీ మామూలు ప్రజానీకం అమితభారలతోను ప్రయాణ వౌకర్యాలు లేక ఎన్నో విధాలుగా బాధలకు గురౌతున్నారు. అందుకే ఏదొక విధంగా బాధలకు గురౌతున్నా ప్రత్యేకాంధ్రను సాధిద్దామని ఆశతో మనసును సంతోషపెట్టుకుంటున్నారు.

ఉద్యమానికి నాందివలికిన విద్యార్థులు కావలసిన భోగట్టానందించిన ఎన్.జి.ఓ.లు వీరితో చేతులు కలపిన అందరు ప్రజానీకులు తమ బాధ్యతను ఒక్కసారి గుర్తు తెచ్చుకోవడం మంచిది

ప్రాణాలు కోల్పోయినా, మానవంగా పైనా నాయకులిచ్చిన తీర్మానాలకు నిర్ణయాలకు కట్టుబడి ఉద్యమం జయప్రదం చేస్తున్నారు. వారి ఒర్పును పరీక్షించడం ప్రేదు స్కరం కాదేమో!

విద్యార్థులు, యువజనులు తమ బాధ జీవితాలకు పునాదులు వారే వేసికొంటారు. అంతేకాని ప్రజలలో వుండి ప్రజలను మభ్యపెట్టడం ప్రజాప్రతినిధులకు తగదని ప్రజల వాదులను పరీక్షించి త్వరితగతిని అన్ని వర్గాల వారు యేకమై ప్రజలకు విజమైన నాయకుల నిరూపించుకోవడం వారి కనీస ధర్మం. అంతేకాని బహిరంగసభలు పూరేగింపులు మన ధ్యేయాన్ని సాధించలేవు. ఈ సత్యాన్ని రాజకీయ నాయకులు తెలిసికొని ప్రగతి మార్గ దర్శకులు కావాలని ఆశిస్తున్నాము.

అమరసేన ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 5— ప్రస్తుత అత్యవసర పరిస్థితులదృష్ట్యా, కేంద్రకార్యాచరణ సమితి ఆశయాలను, ఆజ్ఞలను క్రమశిక్షణతో నెరవేర్చుటకు నే డిక్కడ జరిగిన సమావేశంలో అమరసేన ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు. సమావేశానికి సమితి కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ చంద్ర శతపతి అధ్యక్షత వహించారు.

ఈ క్రింది వారితో తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వ్యవస్థాపకులు శ్రీ ఎం. శాస్త్రారావు, అధ్యక్షులు: శ్రీ పల్లాటి కృష్ణయ్య (న్యాయవాది) ఉపాధ్యక్షులు: శ్రీ కె. గంగాధరరావు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, శ్రీ నూకల రామారావు. కార్యదర్శులు: శ్రీ వి. నటరాజ్, కుమారి వి. శ్రీదేవి (వైద్య విద్యార్థిని). సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. ఎం. చౌదరి, మరి నదుముగురు కార్యవర్గ సభ్యులను. నలుగురితో పలహా సంఘాన్ని కూడా ఎన్నుకొన్నారు.

ప్రత్యేక ఆంధ్రకు కేంద్రం అంగీకరిస్తేనే...

ఉద్యమం విరమణ: గిద్దలూరు సభలో ఆచార్య రంగా ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, ఫిబ్రవరి 6— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం పదివులకు రాజీనామా యిచ్చిన ఆంధ్ర మంత్రులు శ్రీ వి వి. సుబ్బారెడ్డి నాయకత్వాన ఈ ప్రజా ఉద్యమంలో పాల్గొంటున్నారని ప్రత్యేక రాష్ట్ర స్థాపన విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుకూల నిర్ణయం వచ్చే వరకు ఉద్యమాన్ని విరమించరాదని ప్రజలకు ఆచార్య ఎన్. జి. రంగా విజ్ఞప్తిచేశారు.

ఇప్పుడు మన ఏకైక నాయకుడు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి తప్ప మరొకరు కారని ఆయన స్పష్టం చేశారు

ఇక్కడ జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో శ్రీ వి. రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆచార్య రంగా ప్రసంగిస్తూ ప్రజలకు పై విధంగా విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రజల కోర్కెలు వారి మనోభావాల గురించి శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి మాత్రమే బాగా తెలుసునని ఆంధ్ర ప్రాంతంలోని పెద్దలు, విన్నలు అందరు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని బాహాటంగా కోరుతున్నారని ఇది ఎవరు కాదనలేని సత్యసత్యమని ఆయన అన్నారు.

ఏ నేరం చేయని ప్రజలను అరెస్టుచేయడాన్ని ఆచార్య రంగా పోలీసులకు సలహా యిచ్చారు. ఇప్పుడు ఎవరేని బాధలకు లోనవుతున్న ప్రజలకు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ప్రయోజనాలు చేకూరుతాయని ఆచార్య ఎన్, జి. రంగా చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని శాంతియుత పద్ధతులలో కొనసాగించవలసిందని ఆంధ్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

నభలో కావనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరంలో మనము రెండవ తరగతి పౌరులుగా జీవించలేమని అన్నారు. ప్రస్తుత దశలో ఆంధ్రరాష్ట్ర రాజధాని ఎక్కడరాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరుఅన్న సమస్యలు ముఖ్యమైనవికావని వాటివిగురించి వట్టంచుకొనరాదని అన్నారు. అన్ని ముఖ్యమైన పరిశ్రమలు తెలంగాణా ప్రాంతాలలో వెలకొల్పబడివున్నాయని ఆ కారణాన మనము పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నామని శ్రీ రోశయ్య పేర్కొన్నారు.

వాస్తవాలను ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవడం అవసరం అని ఆయన అన్నారు. ఎన్. జి. ఓ.లను విధిగా అదుకోవాలని సంఘాలకు శ్రీ రోశయ్య విజ్ఞప్తిచేశారు.

తర్వాత కాసనసభ్యులు శ్రీ కందుల ఓబులరెడ్డి, శ్రీయుతులు పసుపులేటి కోటేశ్వరరావు, ఎం. రాజగోపాలరావు, తోటకూర శ్రీ రామమూర్తి, రొండా రామస్వామిరెడ్డి, షేక్ హుసేన్ సాహెబ్, పేపరపు వెంకటేశ్వర్లు ప్రభృతులు కూడా మాట్లాడారు. శ్రీ వి. సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

ఏడుగురు అరెస్టు

గుడ్సురైలు, సమితి కార్యాలయ భవనానికి విప్పుపెట్టారన్న అభియోగంపై ఏడుగురిని శ్రీయుతులు షేక్ పీర్‌వలి (అడ్వకేట్) టి. చంద్రశేఖర్ వి. కోటయ్య, కె. శంకరయ్య, డి. రంగారెడ్డి, కె. రామాంజనేయులు, ఎస్. వి. రమణలను పోలీసులు అరెస్టు చేశారు.



విజయవాడ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ జరిపిన ఊరేగింపు

రాష్ట్ర విభజనపై బ్రహ్మానందరెడ్డి వైఖరి

స్పష్టంచేయాలని విద్యార్థి పరిషత్ నాయకుని ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 6— రాష్ట్ర విభజన విషయంలో మాజీముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ అభిప్రాయాన్ని స్పష్టంచేయాలని విద్యార్థి పరిషత్ ఆర్గనైజింగ్ సెక్రెటరి శ్రీ పిల్లా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అత్యర్థిని కొత్త ముఖ్యమంత్రిగా నిర్ణయించడానికి ప్రధానితో ఒక రహస్యఅవగాహన రూపొందుతున్నట్టు, అన్నదే ఆంధ్రలో సాగుతున్న ఉద్యమాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయన సహచరులు న

'ప్రత్యేక ఆంధ్రోద్యమానికి ద్రవిడ మున్నేట్ర కజగం పూర్తి మద్దతు'

విజయవాడ బహిరంగ సభలో డి. ఎం. కె. పార్లమెంటు సభ్యుడు శ్రీ విశ్వనాథన్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 5— ప్రత్యేకాంధ్రోద్యమానికి డి. యం. కె. పూర్తి మద్దతు ఇవ్వగలదని, పార్లమెంటు సమావేశం జరుగబోయే 12 రోజులు ముందుగా ప్లెబిసైట్ తీసుకుని ఆంధ్ర సమస్యను పరిష్కరించాలని, లేకపోతే పార్లమెంటునే స్తంభింపచేయగలమని నేటి పాయంత్రం పార్లమెంటులో డి. ఎం. కె. సభ్యుడు శ్రీ విశ్వనాథన్ ఇక్కడ జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగసభలో హెచ్చరించారు.

ఆంధ్ర సమస్యపై కేంద్రం కమక రాండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగితే అది కాంగ్రెసే పార్లమెంటుసభ్యులకు మాత్రమే పరిమితం కాకూడదనీ, ప్రతిపక్షాల సభ్యులను కూడా సమావేశానికి పిలవాలని ఆయన పేర్కొన్నారు.

తాము ఇంతవరకు నాలుగైదు ఆంధ్ర జిల్లాలు పర్యటించి ఉద్యమాన్ని గమనించామనీ, అయా ప్రాంతాలలో జరిగిన కాల్పులపై న్యాయ విచారణ జరిపించకపోవడం న్యాయంకాదని ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికల్లో శ్రీమతి గాంధికి అసంఖ్యాకంగా ఓట్లు ఇచ్చి గెలిపించిన ఆంధ్ర ప్రాంతానికి అమె నేడు బులెట్లను అందచేసి సత్కరిస్తోందనీ అన్నారు. అమెను దక్షిణాదిలో డి. యం. కె. ప్రతిఘటించి విజయాన్ని సాధించిన విషయం లోకవిదితమేనని అన్నారు.

12 ఆంధ్రజిల్లాలలో జరుగుతున్న ఉద్యమాన్ని అమెకు కళ్ళు వుండికూడా చూడలేకపోతున్నదనీ, పరిష్కార మార్గాన్ని కనుక్కోడానికి బదులు సి. ఆర్. పి. సైన్యాన్ని నడిపి ఉద్యమాన్ని అణచివేయ వచ్చునని అమె భావించడం పొరపాటని ఆయన హెచ్చరించారు.

భారత స్వాతంత్ర్య సమర సమయంలో కూడా కానరాని ఉత్సాహం నేడు యువకులలోను మహిళలలో కానవస్తున్నదనీ, ఆంధ్రులు రక్తం చిందించడానికైనా సిద్ధమనీ ఆయన హెచ్చరించారు.

ఇంతలో ఆంధ్రసేన కార్యదర్శి తన రక్తాన్ని తీసి శ్రీ విశ్వనాథన్ ముఖానికి రక్తంతో బొట్టుపెట్టారు.

స్వాతంత్ర్యోద్యమంలో కూడా రెండు నెలలపాటు కోర్టులను బహిష్కరించడం కాని, వెంట తరలిన ఉద్యోగులు ఆఫీసులకు హాజరు కాకపోవడం కాని జరగలేదనీ, ప్రదుత్వాన్ని స్తంభింపచేయడం జరగలేదనీ, రైళ్ళు రాకపోకలను ఆపివేయడం విమానాలను విమానాశ్రయంలో దిగనీయకుండా చేయడం, కర్ఫ్యూ రోజుల్లో సి. ఆర్. పి. పి మిలటరీని దిక్కరించి, సైనికులు గుళ్ళవర్షం కురిపిస్తే ఆందోళనకారులు రాళ్ళవర్షాన్ని కురిపించడంవంటి సంఘటనలు స్వాతంత్ర్యోద్యమంలో కూడా జరగలేదనీ, ఈ ఘట్టాలు ఆంధ్ర చరిత్రకారులు సువర్ణాక్షరాలతో లిఖించవలసి వుందని ఆయన తెలియజేశారు.

అభూతకల్పన

డి. యం. కె. పార్టీ ఆంధ్రోద్యమానికి ఆర్థిక సహాయం చేస్తున్నదని ఒక దినపత్రికలో చదవడం జరిగిందనీ, అది అభూతకల్పన, అపందర్భమైన విషయమని ఆయన ఖండించారు.

ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు విషయం ప్రస్తావించి ఆయన ప్రజాప్రతినిధి కాదనీ, శ్రీమతి ఇందిర నామినేటెడ్ ఏజెంటని అన్నారు. డి. ఎం. కె. ముఖ్యమంత్రి ప్రధానితో సంప్రతింపులకు 15 మాసాల పరిపాలనలో అడుగుల్లో వెడితే, ఆంధ్ర ముఖ్యమంత్రి 103 సార్లు సంప్రతింపులకు వెళ్లి ఆమె చెప్పినట్లు చేయడం జరిగిందని అన్నారు డి. ఎం. కె. వారు రాష్ట్రానికి ప్రత్యేకాధికారాలు కావాలని కోరితే ఆంధ్ర ముఖ్యమంత్రి రాష్ట్రానికి అధికారాలను ప్రధాన మంత్రికి ధారాదత్తం చేశారని అపహాస్యం చేశారు.

పార్లమెంటు సభ్యులపట్ల నిర్లక్ష్యం

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకు ఆంధ్ర పరిస్థితిపై సత్వచెప్పడానికిగాను అవకాశం యివ్వకపోవడం ఆమె నిరంకుశత్వాన్ని విరూపిస్తుంది. ఈనాటి శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణకు, ఆమెన అమరవీరులకు జరిగిన పార్లమెంటు సభ్యులందరుకు, 12 జిల్లాలకు చెందిన ఆంధ్రులందరికి అవమానకరమైన విషయమని ఆయన హెచ్చరించారు.

విషం ఉధృత రూపం

రేపటి నుంచి ఆంధ్రోద్యమ ప్రస్తుత రూపం మారిపోతుందనీ ఉధృత రూపం ధరించగలదని ఉద్యమాన్ని అణచివేయడానికిగానుంచిన్నటినుంచిమిలటరీ సి ఆర్. పి పారామిలిటరీ దళాలను దింపడం ప్రారంభించిందని అన్నారు.

మూడు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను అణచివేయడం సులువుకానీ రెండు వేల కోట్ల రూపాయలు మిలిటరీమీద వ్యయం చేస్తున్నారనీ, సరిహద్దులలో పోరాడవలసిన సైనికులను, స్వదేశం మీదకు ఉరికించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు ప్రజలను మిలిటరీతో పూర్వం వున్న కొరవల సన్నగిల్లుతుందని ఆయన అన్నారు.

ఆనందనిలయంలో బంధింపబడిన 60 మందికాపనసభ్యులు ఇప్పటికైనా బాస్తవాన్ని గ్రహించి ఉద్యమంలోకి దూకాలనీ, లేకపోతే వారితోపాటు ప్రధాని శాశ్వతంగా దూరం కాగలదనీ అన్నారు.

శ్రీ, పురుషులు యావన్మంది, ఉద్యమంలోకిదూకి జైళ్ళకు వెళ్ళాలనీ జైళ్ళు సరిపోవకపోతే, 12 జిల్లాలను ఇందిరా ప్రభుత్వం జైళ్లుగా మార్చినా అత్యంతరం వుండబోదనీ ఆయన పేర్కొన్నారు.

తొలుత అమర జీవులు శ్రీ పొట్టి శ్రీరాములు, ఆంధ్రకేసరి ప్రకాశం అనుపులు బానివ అమరజీవులకు శ్రద్ధాంజలి ఘటించి ఉపన్యాసాన్ని ప్రారంభించారు.

సమావేశం ఆంధ్రసేన అధ్యక్షతన పి. డబ్లు డి గ్రౌండ్స్‌లో శ్రీ జి. రామమూర్తిచౌదరి అధ్యక్షతన జరిగింది సమావేశానికి వేలాదిగా స్త్రీలు, పురుషులు హాజరయ్యారు.

ఆంధ్రసేన వ్యవస్థాపకులు శ్రీ మూదాల ఆనకిరాం, కుమారి జయశ్రీ, రాజ్యసభ సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, కుమారి జయలక్ష్మి, శాసనసభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆంధ్రసేన సెక్రటరీ నరసింహారావు, శ్రీ సుంకరమురళీధర్, కుమారి రమాదేవి, కుమారి సమత, శ్రీ వి. సుధాకర్, శ్రీ శర్మ శ్రీ కె. నరసింహారావు తదితరులు ఉద్యమంలో ముందు ఏ విధంగా నిర్వహించాలనే విషయంపై ప్రసంగించారు.

సమానంతరం నృత్యప్రదర్శన, బుర్రకథ జై ఆంధ్ర పాటలను నిర్వహించారు.

ఆంధ్రసేన విప్లవ కార్యక్రమం

గెరిల్లా పద్ధతులకు విజయవాడ సభలో వక్తల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 5— వచ్చే 10 రోజులలో ఆంధ్ర ప్రాంతంలోని రైళ్ళు రాకపోకలను, ప్రభుత్వ వాహనాల కదలికను పూర్తిగా స్తంభింపజేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవలసిందిగా అతివాద సంస్థ "ఆంధ్ర సేన" నేడు ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

సేన విప్లవ కార్యాచరణకు సంబంధించిన 14 అంశాల ఎజండాన్ని ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ ఆనకిరామ్ నేడిక్కడ బహిరంగ సభలో ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా — టెలిఫోన్ ఎక్స్ఛేంజి, పోస్టాఫీసులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆలిండియా రేడియో విజయవాడ కడప, విశాఖ స్టేషన్‌లను పూర్తిగా స్తంభింపజేయడం కూడా వుంది.

పోలీసు అధికార్ల కుటుంబాలపట్ల సంఘ బహిష్కరణ

ఫిబ్రవరి 10 న డ్యూటీకు గైర్‌హాజర్ కాకుండా పుండేపోలీసులు అధికారుల కుటుంబాలపట్ల సంఘబహిష్కరణ చర్యలు తీసుకొనగలమనికూడా ఆంధ్రసేన హెచ్చరించింది.

ప్రస్తుతం హైదరాబాద్‌లో వుండిపోయిన సమైక్యతావాదులైన లెజిస్లేటరు ఫిబ్రవరి 10 లోగా తమ వియోజక వర్గాలకు తరలి రావాలనీ, లేనిపక్షంలో ఏ రకమైన చర్య ద్వారానైనా సరే వారిని తీసుకురాగలమని సేన హెచ్చరించింది.

సేన సమరశీల కార్యక్రమాన్ని ఇండిపెండెంట్ శాసనసభ్యుడు శ్రీనివాసులరెడ్డి, రాజ్యసభ సభ్యుడు శ్రీ పాపిరెడ్డి ప్రశంసించి, జయప్రదం కావాలని ఆశీస్సులు పలికారు.

ఈ రోజు సభలో మాట్లాడిన పెక్కుమంది వక్తలు, సి. ఆర్. పి. సైన్యంతో ముఖాముఖి జరపకుండా ప్రత్యక్ష చర్యలు మాని గెరిల్లా పోరాటపు ఎత్తుగడలు అనుసరించాలని ప్రజలను కోరారు.

"దక్షిణ భారతంపై ప్రధాని కసి"

"ప్రత్యేకరాష్ట్రం ఇవ్వకపోతే విప్లవపంథా": శ్రీనివాసులరెడ్డి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 5 — ఆంధ్రసేన ఆధ్వర్యంలో గాంధి పార్కులో జరిగిన గొప్ప బహిరంగసభలో శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రసంగిస్తూ, సి. ఆర్. పి. వారి అత్యాచారాలు ఎక్కువగా ఉన్నాయనీ, వారిని సోషల్ బాయ్‌కాట్ చేయాలనీ శాంతియుతఉద్యమాన్ని విడనాడి హింసాకాండకు దిగవలసి వస్తుందనీ, మనం జైళ్ళను నింపాలనీ, ప్రధానికి ఉత్తర భారతమేగాని దక్షిణ భారతము కనపించదనీ ఆమె దక్షిణ భారతముపై కసిలూనినట్టున్నదనీ, ఆలస్యములేకుండా ప్రత్యేకరాష్ట్రం ప్రకటించకపోయినట్లయితే విప్లవం రాగలదనీ హెచ్చరించారు. శ్రీ ఎమ్. జి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సి. రత్నచౌదరి స్వాగతం పలికారు. సర్వశ్రీ వై. వెంకట్రావు, కె. రోశయ్య బెజవాడ పాపిరెడ్డి మాదాల ఆనకిరాం ప్రభృతులు ప్రసంగించారు.

వదునాల్గు ఏండ్ల బాలిక కుమారి జయశ్రీ ఉద్వేగపూరితంగా ప్రసంగిస్తూ ప్రతిష్ఠాత్మక యంగ్రాంగాన్ని స్వంభింపజేయాలి; ఆంధ్రుల ఆవేశం నిరూపించుకోవాలి. నేడు కేంద్ర ప్రభుత్వమేఒకగూండాగాతయారైనదన్నారు. ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ యు. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

కొరిటిపాడులో ఆంధ్రసేవాదళం ఆధ్వర్యంలో జైలునుంచి విడుదలయిన శాసనసభ్యులు శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నంకు సన్మానసభ జరిగినది. సభకు శ్రీ పడింపల్లి లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, మాడిశెట్టి నారాయణస్వామి. టి. పరమేశ్వరరావు, పి. శివరామకృష్ణారెడ్డి డాక్టరు లలితాచంద్రహాస ప్రభృతులు ఉపన్యసించారు.

కృష్ణాకెనాల్ స్టేషన్ మూసివేత

ఉద్యమకారుల దాడి ఫలితంగా

విజయవాడ, ఫిబ్రవరి 5— నేటి మధ్యాహ్నం 50 మంది ప్రత్యేక ఆంధ్రోద్యమకారులు కృష్ణా కెనాల్ స్టేషన్, క్యాబిన్‌కు వచ్చి అక్కడి ఫోన్లకనెక్షన్లను తీసివేసి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ఇళ్ళకువెళ్ళి పొమ్మని ఆదేశించారు. ఉద్యోగులు ఇళ్ళకు వెళ్ళిపోయిన కారణాన కృష్ణా కెనాల్ స్టేషన్ కార్యాలయాన్ని మూసివేసినట్టు ఇక్కడి డివిజనల్ రైల్వే అధికారులకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

నేటి సేకువ జామున 4—30 గంటలకు అంగలకుదురు—పంగం జాగర్ల మూడి స్టేషన్ల మధ్య లిడ్డి ప్రదేశానికి 30 మంది లారీలో వచ్చి అక్కడి కొన్ని స్లీపర్లు తగులబెట్టినట్టు స్థానిక రైల్వే అధికారులకు వార్త అందినది.

విన్న మద్రాసు నుంచి బయలుదేరిన 33 వ నెంబర్ మద్రాస్—హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను ఉద్యమకారులు రాజమండ్రి వద్ద నిలిపి వేశారు. వారు ఇంజన్ డ్రైవరును రెండు ఇంజన్‌లోకి ఎక్కనివ్వలేదని ఇక్కడి రైల్వే అధికారులు తెలిపారు.

విజయవాడలో ప్రభుత్వ లారీ, జీపు దగ్ధం

ఆంధ్రోద్యమకారుల కార్యక్రమంలో ఒక భాగం

విజయవాడ, ఫిబ్రవరి 5— ఆంధ్రసేన నేటి రాత్రి జరిపే కార్యక్రమాన్ని ప్రకటించిన వెనువెంటనే రోడ్లు, భవనాలకు చెందిన ఆఫీసుకువెళ్ళి ఒక లారీని తగులబెట్టారు.

కొంతమంది చిన్నకారులోవచ్చి ఈ చర్యకు పూనుకొన్నట్టు తెలుస్తున్నది

మరొక జీపుపై కూడా పెట్రోలుపోసి తగులబెట్టారు. కాని దానిని వెంటనే ఆర్పివేశారు.

ఈ సంఘటన ఆఫీసు వాచ్‌మెన్ కళ్ళ ఎదుట జరిగింది.

వేటపాలెంలో మద్రాస్—హౌరా జనతా 2 గంటలు నిలుపుదల

చీరాల రైల్వే క్యాబిన్‌లకు తాళాలుపడిన ఫలితంగా

చీరాల, ఫిబ్రవరి 5— ఆంధ్రసేన సభ్యులు ఇక్కడి రెండు రైల్వే క్యాబిన్లను నేడు సాయంత్రం నాలుగు గంటలనుండి అరుగంటలవరకు తాళాలు వేసివుంచిన కారణాన మద్రాస్—హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను రెండు గంటలసేపు నిలిపివేశారు.

రెండు షాడ్టుపైలట్ సిగ్నల్స్‌లోని సాయుధ దళాలు ఇక్కడి స్టేషన్‌లోని అసిస్టెంట్ స్టేషన్ మాష్టర్ కార్యాలయంలో వున్నప్పటికి రెండు క్యాబిన్లకు తాళాలు వేయబడ్డాయని తెలుస్తున్నది.

విజయవాడలోని రైల్వే డివిజనల్ అధికారుల ఆదేశాలపై ఇక్కడి రైల్వే స్టేషన్‌లో మిలిటరీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

మచిలీపట్నం ఎర్. బి. సి. ఉద్యోగులు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ జరిపిన ఊరేగింపు

శ్రీ సుబ్బారెడ్డికి కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆహ్వానం?

శ్రీ బసిరెడ్డితో ఫోనులో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ సంభాషణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5— ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని చర్చలకు రావలసిందిగా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర దయాళ్ శర్మ ఆహ్వానించవచ్చునని ఇక్కడ తెలియ వచ్చినదని పి. టి. ఐ. విలేకరి తెలుపుతున్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌తో మాజీ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు ఫోన్‌లో సంభాషించారని తెలిసింది.

శ్రీ సుబ్బారెడ్డిని ఫోన్‌పై కాంటాక్టు చేయడానికి ప్రయత్నించారని, కాని సాధ్యం కాలేదని శ్రీ యాదవ్ ఫోన్‌లో శ్రీ బసిరెడ్డికి తెలిపారని తెలిసింది.

ప్రత్యేకోద్యమ నాయకులు ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకోవడానికి దారితీసిన పరిస్థితులను శ్రీ బసిరెడ్డి శ్రీ యాదవ్‌కు తెలియజేశారు.

కార్యాచరణ పంథం నాయకుని హోదాలో శ్రీ సుబ్బారెడ్డిని ఆహ్వానించి వుండవలసిందని, అలాచేయకపోగా కార్యాచరణసంఘంలో ఇద్దరు ప్రముఖులను అరెస్టు చేసిన తరువాత ప్రత్యేకవాదులు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసి వచ్చినదని శ్రీ బసిరెడ్డి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికి చెప్పినట్టు తెలియవచ్చింది.

విజానికి విన్నర్రాశ్రీ విమానంలో ఢిల్లీ వెళ్ళేందుకు ముగ్గురు ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు నాయకులు సీట్లు బుక్ చేసుకున్నారని, కాని తాజావరిస్థితిని సమీక్షించుకున్న తరువాత పర్యటనను రద్దు చేసుకున్నారని శ్రీ బసిరెడ్డి తెలిపినట్టు తెలిసింది.

హైదరాబాద్‌లో శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5—మాజీ లోకసభ స్పీకర్, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విన్న రాత్రి ఇక్కడికి వచ్చారు. వ్యక్తిగతమైన పని మీద ఆయన ఇక్కడికి వచ్చారు.

'ప్రతిష్ఠకైపాకులాడక ప్రజాభిప్రాయాన్ని మన్నించాలి'

ప్రధానికి విద్యార్థి నాయకుడు శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ విజ్ఞప్తి

కాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 6—విద్యార్థి కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ ఈ కింది విధంగా ప్రకటిస్తున్నారు:

"ప్రధాని వ్యక్తిత్వానికి ఆంధ్రలో సాగుతున్న మహత్తర ప్రజాఉద్యమం పరీక్షలాంటిది. ఇది స్వార్థపరులు, టూస్వాములు ప్రారంభించిన ఉద్యమం కాదని. ప్రజా ఉద్యమమని ప్రధాని ఈసరికి తెలుసుకొని వుండాలి ప్రతిష్ఠకోసం ప్రాకులాడక ప్రజాభిప్రాయానికి తలవొగ్గవలసిందని ఆమెకు విజ్ఞప్తి చేస్తున్నాను.

"ఇప్పటికే ఆంధ్రప్రాంతంలో మిలిటరీ పదఘట్టనలు మిన్నుముట్టుతున్నాయి. ప్రజా కదలికలకు గాలం పరిగి. అంతకు మించిన ధ్వనులు గగనతలాన్ని హోరెత్తించేలోగా రాష్ట్ర విభజనకు అంగీకరించడం వివేకవంతమైన పనికొగలదు

"రాష్ట్ర విభజనవల్ల నదీజలాల వివాదం వంటి సమస్యలు ఉత్పన్నం కాలేవని ఆమె వాదించడం విడ్డూరకరం. పంజాబ్. హర్యానాల మధ్య భాక్రానంగల్ ప్రాజెక్టు విషయంలో వివాదం ఏదైనా వున్నదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

"తమ న్యాయమైన కోర్కెను లక్ష్యాన్ని సాధించుకునేందుకు మూడు కోట్ల ఆంధ్రులు ఎటువంటి పరిణామాలను ఎదుర్కొనడానికైనా సిద్ధంగానే వున్నారు. విజయమో, వీరస్వర్గమో అన్న ఒక్కమార్గమే తమ ముందు వున్నదని వారు తీర్మానించుకున్నారు.

"తొలి భారతీయుల ప్రాణాలు మరికొన్ని బలికాకముందే రాష్ట్ర విభజనను అంగీకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

తిరుపతి బంద్‌కు కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 5— ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ ప్రభావం మంచి దేశంలోనెల్లా భాగ్యవంతుడైన వెంకటేశ్వరస్వామి కూడా తప్పించుకోలేదు.

నేటి రాత్రి ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాజ్యసభ సభ్యుడు శ్రీ బి. పాపిరెడ్డి, తిరుపతి దేవాలయంలోకి యాత్రికులను వెళ్ళకుండా చేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.

ఆ కార్యక్రమాన్నిగనుక జయప్రదంగా అమలు జరిపితే వెంకటేశ్వరస్వామి కూడా విడుదల రాక ఇబ్బంది పడతాడని ఆయన అన్నారు.

7 న విజయవాడలో టీచర్ల సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 5— 7 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఇక్కడ కాకాని గిడ్డుహాల్‌లో విజయవాడ పట్టణం, పట్టణ పరిసరాలలోని ఉపాధ్యాయుల సమావేశం జరుగుతుందని పట్టణ ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఇ. ఎస్. ఆర్. కె. ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.

'అరెస్టులవల్ల ఉద్యమం పరిధులు దాటగలదు'

పట్టణ కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 5— నాయకుల అరెస్టులపై విజయవాడ పట్టణ కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ఒక ప్రకటన చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను రెచ్చగొడుతున్నారు. "ప్రత్యేకాంధ్రోద్యమం నూరు రోజులకు పైబడి ఉధృతంగా ఆంధ్ర ప్రాంత మంతటా జరుగుతోంది. అందులో అన్ని వర్గాలవారు, అన్ని వృత్తుల వారు పాల్గొనడం జరిగినది. రైళ్ళు లేవు, బస్సులు లేవు, విమానాలులేవు. కాలేజీలు లేవు పాఠశాలలు లేవు. కోర్టులులేవు, సెంట్రల్ ఆఫీసులులేవు, బ్యాంకులు, పోస్టాఫీసులు నామమాత్రంగా పని చేస్తున్నాయి.

కనీ వినీ ఎరుగనంతటి బ్రహ్మాండమైన ఊరేగింపులు, మహాసభలు జరిగినాయి. జరుగుతున్నాయి. వందలకొద్దీ యువకులు, విద్యార్థులు ప్రాణాలొడ్డడం, క్షతగాత్రులవడం జరిగింది. వృత్తి సంఘాలవారు వివిధరీతులలో తమ ప్రత్యేకాంధ్ర వాంఛను వెలుగెత్తి చాటారు. ఇండ్లపాటించారు. ముక్కోటి ఆంధ్రులు ప్రత్యేకాంధ్రయే తమ ధ్యేయమని గొంతెత్తి దిక్కులు పిక్కటిల్లేలట్టు చెప్తున్నారు. ఇంకా ఇంతకన్న ప్రజలు తమ కోర్కెను చెప్పుకోడానికి మరేం చేయాలి? కేంద్ర ప్రభుత్వం తన సమ్మతి తెలపకుండా కూర్చోవడంలో అర్థమేమిటి? పైపెచ్చు కొన్ని కంపెనీల సైన్యాన్ని ఎందుకు దించుతుంది? ఇంత ప్రస్ఫుటంగా ప్రతిబింబించుతున్న ప్రజాభీష్టాన్ని కేంద్రం శాంతపరచుకత తృణీకరించడాన్ని నియంతృత్వమనక వేరు భావ్యం చెప్పలేము.

ప్రజా నాయకులను నిర్బంధిస్తే ప్రజోద్యమాలు ఆగిపోవని ఒకసారి రుజువైపోయింది.

ఈ అరెస్టులతో, మరి కొంతమంది అరెస్టులతో ఉద్యమం ఆగదు. కాగా, అది కొన్ని పరిధులను దాటవచ్చు. ప్రజాభిప్రాయాన్ని భిన్నంగా కేంద్ర ప్రభుత్వపు మొండి వైఖరికి, దాని విధానాలకు, నాయకులఅరెస్టులకు ప్రజలు విసిగిపోతున్నారు. కోపోద్రిక్తులవుతున్నారు. ఇక ఏ అవాంఛనీయ సంఘటనలు జరిగినా దానికి ఉద్యమ నాయకులు బాధ్యులు కాబోరు, ముమ్మాటికి ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరిస్తున్నాను.

రాజమండ్రిలో శ్రీ క్రొవ్విడి లింగరాజు ప్రభృతుల అరెస్టు

144 వ సెక్షన్ ఉల్లంఘన ఆరోపణపై

రాజమండ్రి, ఫిబ్రవరి 5— ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ క్రొవ్విడి లింగరాజు, జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ మాజీ కార్యదర్శి శ్రీ పొన్నాడ వెంకటాచలపతిరావు శ్రీ ఎం. నారాయణరావు (అడ్వకేట్), శ్రీ ఎమ్. జాన్, లోడగు అప్పాజి, శ్రీ కోళ్ళ వీరభద్రస్వామి, శ్రీ గాడిచర్ల వెంకట్రామమూర్తి, కుమారి కొకావి అరుణశేషు, కుమార్, తవ్వల లక్ష్మీకుమార్‌లు నేడు ఇక్కడ 144 వ సెక్షన్‌ను దిక్కరించారన్న ఆరోపణపై వారిని పోలీసులు అరెస్టు చేశారు.

161 వ సెక్షన్ క్రింద అరుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

జై ఆంధ్ర సమితి అధ్యక్షుడు, జిల్లా కార్యాచరణ సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎం.బి బి.ఎస్.ఆర్. శర్మ, వీరేశలింగం జూనియర్ కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ సీమతుర్తి సుబ్బారావు, దవళేశ్వరానికి చెందిన శ్రీ పెద్దాడ రామచంద్రరావు, శ్రీ కె. హనన్‌లను నేడు ఇక్కడ అంతరంగిక భద్రతాచట్టం క్రింద పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వీరరాఘవరావును పోలీసులు విన్న ఇక్కడ అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టుచేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు పంపారు.

రాజమండ్రిలో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ బొడ్డు సూర్యనారాయణరావు మృతికి సంతాప సూచకంగా విన్న ఇక్కడికొవచ్చినవారిలో శ్రీ క్రొవ్విడి లింగరాజు, డాక్టర్ ఎం. బి. వాగేశ్వరరావు, శ్రీ ఎ. పి. రెడ్డి శ్రీ మీ అప్పలస్వామి, శ్రీ పోతుల వీరభద్రరావు, శ్రీ ఎం. బి. బి. ఎస్. ఆర్. శర్మ నాయకత్వం వహించారు.

144 వ సెక్షన్ ఉల్లంఘన ఆరోపణపై నేడు ఇక్కడ అరెస్టు అయిన శ్రీ క్రొవ్విడి లింగరాజును, మరి ఎనిమిది మందిని పోలీసులు స్థానిక జూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. మేజిస్ట్రేట్ వారికి అయిదురోజులు జైలుశిక్షవిధించారు. శ్రీ క్రొవ్విడి లింగరాజు 144 వ సెక్షన్‌ను దిక్కరించడానికిగల కారణాలను వివరిస్తూ కోర్టులో ఒక ప్రకటన చేశారు.

కులమత ప్రాతిపదికలు లేని మహోద్యమం

కోట నందూరు సభలో విశాఖ పరిషత్ అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, ఫిబ్రవరి 6— కుల, మత, వర్గ, వర్ణ ప్రాతిపదికలు లేకుండా ప్రత్యేకాంధ్రోద్యమం ప్రారంభమైందని, ఈ ఉద్యమం పెటుబడిదారులు, భూస్వాముల మద్దతుతో నడవడంలేదని విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు ఇక్కడికి పదిమైళ్ళ దూరంలోవున్న కోటనందూరులో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

రెండవ తేదీ రాత్రి జరిగినసభకు మూడు వేలమంది హాజరయ్యారు.

ఉద్యమంలో లాయర్లు, డాక్టర్లవంటి మేధావివర్గం పాల్గొనడం అపూర్వమనీ, ఇప్పుడు ఆంధ్రలో ఒకటేపార్టీ వున్నదనీ అయిన పేర్కొన్నారు.

ప్రత్యేకాంధ్ర సాధించు కొనడంలో హింసను విసర్జించాలని శ్రీ సీతారామరాజు విజ్ఞప్తి చేశారు.

స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి ప్రధాని పంచసూత్ర పథకాన్ని విశేషంగా విమర్శించి, ఆంధ్ర తెలంగాణాలుగా విడగొట్టడం మంచిదని సూచించారు.

ఉద్యమంలో మరణించిన వారికి ఆమె శ్రద్ధాంజలి ఘటించి, ఆంధ్ర లెజిస్లేటర్లు రాజీనామాలు కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాయనీ, రక్తపాత రహిత విప్లవంగా ఉద్యమాన్ని నడిపాలని శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధించారు.

సభకు అన్నవరం సమితి అధ్యక్షుడు శ్రీ బంటులూరి జగన్నాథరాజు అధ్యక్షత వహించారు. నర్సీపట్టణం సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరావు. ఉత్తర సమితి అధ్యక్షుడు శ్రీ నూకరాజు, శ్రీ ఆర్. చిదంబరం ప్రసంగించారు. శ్రీ రామమూర్తి వందనసమర్పణచేశారు. జి ఆంధ్రకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఈ సభ జరిగినది.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వితరణ

తుని, ఫిబ్రవరి 6— విశాఖపట్టణం పోలీసులు కాల్పులలో మరణించిన అయిదుగురు వ్యక్తుల కుటుంబాలకు సహాయంగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వేయిరూపాయలు విరాళం ఇచ్చినట్టు విశాఖ జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ సాగి సీతారామరాజు 'ఆంధ్రజ్యోతి' విలేకరికి తెలియచేశారు.

ఆంధ్ర ఉద్యమానికి పూర్తి సమర్థన

ఆంధ్ర నాటక కళాసమితి కార్యవర్గ తీర్మానాలు

విజయవాడ, ఫిబ్రవరి 6— ఆంధ్ర నాటక కళాసమితి కార్యవర్గం డా. కె. కె. వీరయ్య అధ్యక్షతన శ్రీ లతా జ్యోయిలరీ కంపెనీలో సమావేశమై ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకొరకు జరుగుతున్న ఉద్యమ

పొగాకు నిల్వల అమ్మకం సమస్య

ఉద్యమ నాయకులకు శ్రీ జి. వి. రత్తయ్య విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 6— శాసనసభ్యులు శ్రీ జి. వి. రత్తయ్య నేడొక ప్రకటనచేస్తూ ఇలా తెలియజేశారు.

"ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో ఆరేడు జిల్లాలలో వర్జీనియా పొగాకును రైతులు పండించి తయారుగా వుంచారు. ప్రతి సంవత్సరం జనవరి ఆఖరివారంలో ప్రారంభించి కొనుగోలు జరుగుతుంది. కాని ఈ ఏడాది ఆంధ్రోద్యమ ప్రభావంవల్ల ఇంతవరకు మార్కెట్ ప్రారంభంకాలేదు. అందువల్ల రైతులు తయారైన పొగాకు అమ్మకం కాక డబ్బుకు ఇబ్బందిపడుతున్నారు. వ్యాపారస్థులు తాము కొనుగోలుచేస్తే, గ్రేడ్ చేసి బేళ్ళుకట్టి ఎగుమతి చేయవీయరేమో నని భయపడుతున్నారు. కనుక ఉద్యమ నాయకులు, విద్యార్థి నాయకులు, యువనాయకులు, ప్రజలు ఈ ఇబ్బందులను అర్థంచేసుకొని ఇటు రైతులకుగాని, అటు పొగాకు కొనుగోలు చేసే వ్యాపారస్థులకుగాని, పనిచేసే వేలాది కార్మికులకుగాని ఎవిధమైన ఇబ్బంది కలుగకుండా రవాణా సౌకర్యాలు, బ్యాంకులు, ఎక్స్ యిడ్, ఎగ్మార్క్ ఆఫీసులను రోజు విడిచి రోజు పనిచేయడానికి సహకరింపవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే నష్టపడి తాము పండించిన పొగాకును రైతులు అమ్ముకోలేని పరిస్థితిలో పడగలరు. లక్షలాది కార్మికులకు జీవనోపాధిలేని పరిస్థితి కలిగించినట్టు కాగలదు."

శ్రీ వసంత నాగేశ్వరరావు విజ్ఞప్తి

ప్రస్తుతపు ఉద్యమసందర్భంగా పొగాకు రైతులు ఆర్థికమైన ఇబ్బందులకు లోనౌతున్నారని. ఎన్ను హామీలిచ్చినా ఉద్యమతీవ్రత కారణాన కొద్ది రోజులవరకు కంపెనీలు తెరిచే అవకాశాలు కనబడడం లేదని ఎం. ఎల్. ఏ. శ్రీ వసంత నాగేశ్వరరావు నేడొక ప్రకటనలో తెలియజేశారు. కంపెనీలు తెరవకపోయినా, పొగాకు పండించే ప్రాంతాలకు వెళ్ళి రైతులకు ఆధ్యాత్మగా ధైర్యంపెట్టి వారిని ప్రస్తుత సంక్షోభం నుండి కాపాడాలని పొగాకు కంపెనీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీకాళహస్తిలో బియ్యం లారీ పట్టివేత

జోనల్ ఉత్తర్వులు తుల్తపించిన నేరానికి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6— జోనల్ ఉత్తర్వులను, అల్లంపురపరి 15 వేల రూపాయల విలువైన 150 బస్తాల ఆహారధాన్యాలు వెల్లూరుకువెళ్ళి తరువత రవాణా చేస్తున్నందుకు పోలీసులు ఈ నెల మూడవ తేదీన ఇక్కడ ఒక లారీని పట్టుకున్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. నాగమూలనం, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ సి. కృష్ణమూర్తి, శ్రీ వి. నారాయణరెడ్డి సహాయంతో ఈ పనిని సాధించారు.

లారీ-బియ్యం స్వాధీనంచేసుకుని జోనల్ సప్లయ్ కార్పొరేషన్ మేనేజరుకు అప్పగించడం జరిగింది.

ఈ సందర్భంగా డ్రైవరు, వర్తకులను అరెస్టు చేశారు.

తెలంగాణాతో వాణిజ్య సంబంధాలరద్దుకునిర్ణయం

పునఃపరిశీలించాలని కేంద్ర కార్యాచరణ సమితికి తాడేపల్లిగూడెం శాఖ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 6— తెలంగాణాతో ఎట్టి వ్యాపార సంబంధాలు వుంచుకోవడంగాని, అనుమతించడంగాని చేయరాదని ప్రత్యేకాంధ్రోద్యమ కారులను కోరుతూ ఇటీవల ఇక్కడ జరిగిన కేంద్ర కార్యాచరణ సమితి తీర్మానించింది. సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

బియ్యం దొంగరవాణా పెద్దయెత్తున జరుగుతున్న దృష్ట్యా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందిగా స్థానిక కార్యాచరణ సమితి అభ్యర్థించింది. భీమవరం, తాలూకాలో ఎగుమతులకు అనుమతిపొందిన బియ్యాన్నికూడ ఆందోళనకారులు పెద్ద ఎత్తున ఆపివేశారు.

ఆందోళనకారులు నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు.

ఎన్. జి. ఓ. ల కోసం డాక్టర్లు ఉచిత వైద్యశాలలను నిర్వహిస్తున్నారు. అయితే, ఇరవయిమాత్రం వైద్యులు డాక్టర్లవద్దకు వెళ్ళవలసి వస్తున్నది.

సామాన్య మానవుడు గత 35 ఏళ్ళుగా ఎన్నడూ పడనంత ఇబ్బందులు ఇపుడు ఎదుర్కొంటున్నాడు.

ఎరిపాలన స్తంభించిపోయింది. కమ్యూనిజీవన్లు, తదితరపాలు, రోడ్డు, రైలురవాణా సౌకర్యాలు లేకపోవడంవల్ల కోస్తా జిల్లాలలోగల తమ బంధువుల యోగక్షేమాల విషయమై ఇక్కడి ప్రజలు ఆత్రుత చెందుతున్నారు. 15 రోజులుగా పోస్టల్ సౌకర్యాలు ఆగిపోయాయి.

ప్రస్తుత పరిస్థితికి మాజీ ముఖ్యమంత్రి ప్రకటనలు, సమైక్యకావాదుల దర్యలు, ప్రధాని వైఖరి ప్రధాన కారణాలని ఏలూరు కార్యాచరణ సమితి సహాయ కార్యదర్శి శ్రీ ముసలం దేవేంద్రరావు అన్నారు. ప్రత్యేకాంధ్రోద్యమంలో అవకాశవాదులు, సంఘవిద్రోహులు చేరారని ఆయన అన్నారు.

బ్యాంకులు, తంతితపాలాశాఖ కార్యాలయాలు వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేస్తున్నాయి.

విద్యుత్తుకి కొరతవల్ల కూడా ఇబ్బందిగానే వుంది.

సామాన్య మానవుని పరిస్థితుల గుర్తించిగాని, పెరుగుతున్న ధరలనుగురించి అందోళనకారులు పట్టించుకోవడం లేదు.

ప్రత్యేకాంధ్ర కోరుతూ పట్టణంలో నిరాహార దీక్షలు, ప్రదర్శనలు, సభలు కొనసాగుతున్నాయి. పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో వుంది.

మందు తూగ్రత్తకోసం పోలీసులు రైతుల్ల వారిమంచి తుపాకులు, రివాల్వర్లు తీసివేసివుంటున్నారు. అలాగే సోడా గ్యాస్ సిలిండర్లను కూడా స్వాధీనం చేసి దాచుతున్నారు.

స్థానిక కార్యాచరణ సమితివారు షాపులకు సెలవు దినాన్ని మంగళవారంనుంచి సోమవారానికి మార్చారు. ఈ నిర్ణయం ఈ నెల అయిదవ తేదీనుంచి వర్తిస్తుంది. ఈనిర్ణయాన్ని కిళ్ళీబడ్డీలు, మందుషాపులు కూడా పాటించవలసి వుంటుంది.

బస్సులు, రైళ్ళు లేకపోవడం, ధరల పెరుగుదలవల్ల సామాన్య మానవుడు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నాడు.

నిత్యావసర వస్తువులు సాధారణ ధరలకు అమ్మేలా చూడవలసిందిగా స్థానిక కార్యాచరణ సమితి ఆంధ్రసేన కార్యకర్తలను కోరింది.

పైవేటు బస్సులవారు మామూలు టిక్కెట్టు ధరలనే వసూలు చేస్తున్నారు. తంతి, తపాలా సౌకర్యాలు వారంరోజులుగా పట్టణంలో లేవు.

బియ్యం హోల్‌సేల్ ఎగుమతుల ధరలు క్వింటాలుకు అక్కుళ్ళు రూ. 130లు. ముప్పోరి రు. 150లు. బంగాళ తీగెలు రు. 176 లు. కిచిడి సాంబారు రు. 200 లు ఇడ్లీ రవ్వ రూ 180 లు అమ్ముతున్నారు.

స్థానిక ధాన్యం 75 కిలోల బస్తా అక్కుళ్లు రు. 50 లు. సన్నకృష్ణ కాటుకలు, కిచిడి సాంబారు రు. 60 లు. ముప్పోరి రు. 58 లు అమ్ముతున్నారు.

బందరులో రెండు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో వూరేగింపు

బందరులో 800 ఎడ్లబండ్లతో వ్యవసాయకూలీలచే ప్రదర్శన

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతూ పెద్ద బహిరంగసభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 6— స్థానిక వ్యవసాయ రైతు కూలీల సంఘం అధ్యర్యాన శ్రీశిర్సిశెట్టి సత్యనారాయణ, శ్రీహనుమంతవేని హృషీకేశ-రంగబాబు నాయకత్వాన మొన్న సాయంత్రం 800 ఎడ్లబండ్లతో పెద్ద ఊరేగింపు జరిగినది. 30 వేల మంది ప్రజలు ఊరేగింపులో పాల్గొన్నారు. కొందరు నాయకుల వేషాలతో ప్రదర్శన లిచ్చారు

శ్రీయుతులు పుప్పాల వెంకటనాగేంద్రరావు, కూనపరెడ్డి వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, చిలంకుర్తి నాగేశ్వరరావు, నాటకాల రామయ్య, దుద్రరాజు రామరాజు మేకల గోవిందు ప్రభృతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో విశేషమైన కృషిసల్పారు.

బహిరంగ సభ

బందరు, ఫిబ్రవరి 6— "ప్రత్యేక ఆంధ్రరాష్ట్రి పొందనకోసం ఉద్యమాన్ని నిర్వహిస్తున్న ఉద్యమకారులపై పోలీసులు చేయనుకున్నా, తుపాకులతో కాల్చినా ఇక ప్రజలు సహించి ఊరుకోరు" అని శ్రీ గొట్టలక్ష్మన్న మొన్న రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో పేర్కొన్నారు.

సభకు పట్టణ కేంద్ర కార్యాచరణ సమితి ప్రెసిడెంటు శ్రీ పన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతవహించారు.

పట్టణ ప్రజాపరిషత్తు అధ్యక్షులు డాక్టరు దాలిపర్తి సుబ్బారావు తొలుత స్వాగతం పలికారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో కారు లెవ్వరు లూటీలు చేయడం లేదని, గూండాల చర్యలకు తాము బాధ్యులం కామని శ్రీ లక్ష్మన్న పేర్కొన్నారు.

"తెలంగాణా ప్రజలు తెలంగాణా కావలెనని, ఆంధ్రప్రజలు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలెనని కోరుకొంటున్నట్లుగా "ఇవ్వకు" అనే హక్కు, అధికారం ప్రధానికి లేదు. ఈ దేశం ఆమె సొంతదనం కాదని, "ఇందిరా ప్రయివేట్ లిమిటెడ్"గా ఆమె భావిస్తున్నారు" అని శ్రీ లక్ష్మన్న పేర్కొన్నారు.

సభలో శ్రీయుతులు కొమరగిరి కృష్ణమోహనరావు, ఎన్. వీరాచారి, తూమాటి బాలకోటేశ్వరరావు, తుమ్మల చౌదరి, రాష్ట్ర విద్యార్థి నాయకులు శ్రీ వెంకయ్యనాయుడు, శ్రీ హరిబాబు కూడా ప్రసంగించారు.

ఉద్యమం నిర్వహణలో బందరు పాత్రను శ్రీ పేర్ని కృష్ణమూర్తి వివరించారు.

ఎ. బి. సి. సి. సమావేశాల అలంకరణ గుర్తుకువచ్చేట్టు సింహద్వారాలు. గేటు, పతాకాలతో అలంకరణ. విద్యుద్దీప తోరణాలు ఏర్పాటుచేశారు.

సమావేశకర్త శ్రీ కొనకళ్ళ గణపతి కార్యక్రమాన్ని క్రమశిక్షణతో నిర్వహించారు.

రెండు లక్షలమంది ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.

రాత్రి ఒంటిగంటవరకు సభ జరుగుతూనే ఉన్నది. చలి గాడ్పులను భరిస్తూ వేలాది ప్రజలు అనక్తిగా వక్తల ఉపన్యాసాలు విన్నారు.

సైకిల్ ర్యాలీ

బందరు, ఫిబ్రవరి 6— స్థానిక జీవిత బీమా ఉద్యోగుల కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. కృష్ణమూర్తి, కన్వీనరు శ్రీ వి. అర్. కె వెంకటరావు అధ్యర్యాన మొన్న సైకిల్ ర్యాలీ జరిపారు.

జంటనగరాలలో పనిచేస్తున్న ఆంధ్ర ఎన్. జి. ఓ.లకు రు. 1300 లను వీరు విరాళంగా పంపారు.

ఎల్. ఐ. సి. ఎంప్లాయీస్ కుటుంబాలతో "పెద్ద ఊరేగింపును నిర్వహించారు"

ఆర్. టి. సి. సిబ్బంది

బందరు, ఫిబ్రవరి 6— స్థానిక ఆర్. టి. సి. సిబ్బంది సుమారు అయిదువందల మంది మొన్న డిపో మేనేజరు శ్రీ ఎన్. వి. సుబ్బారావు నాయకత్వాన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ పెద్ద ఊరేగింపు జరిపారు.

పొగాకు కార్మికుల నిరవధిక సమ్మె

చిలకలూరిపేట, ఫిబ్రవరి 6— కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని కోరుతూ గోల్డెన్ బుడాకో కంపెనీ నిర్వాహకులు ఫిబ్రవరి రెండవ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

వేదగా కూలీల నుంచే పొగాకు కొనుగోలు చేయాలని మరికొన్ని కోర్కెల పాదనకు వారు సమ్మె చేస్తున్నారు.

గుంటూరు, గణపవరం, మార్టూరు, పసుమర్రు, మేదరమెట్ల, సింగరాయకొండ, కందుకూరు, లేపర్లె, నందిగామ ప్రాంతాలలో కూడా సమ్మె జరుగుతున్నట్టు యూనియన్ ప్రతినిధి తెలియజేశారు.

"ఉద్యమంలో చీలికలకు కేంద్ర నాయకత్వం కుట్ర"

మర్రిపూడి, శృంగవరం సభలలో ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఫిబ్రవరి 6— తూర్పుగోదావరిజిల్లా రంగంపేట సమితికి చెందిన మర్రిపూడిలో మొన్న సమితి ప్రెసిడెంటు శ్రీ పుండిపల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగినది.

ఎం. ఎల్. ఏ. శ్రీ వంకల సత్యనారాయణ ప్రసంగిస్తూ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని విచ్ఛిన్నపరచాలని నిర్వహించవలసిన, ప్రతియువకుడు ఒక సైనికునిగా తయారు కావలెనని అన్నారు.

శ్రీ ఎడ్డి సుబ్బారావు ఉపన్యసిస్తూ, పిఠాపురమో, వీరవాస్తవమో అనేదే ఆంధ్రుల ఏకైక వివాదం అని అన్నారు.

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ మువ్వన రామారావు మాట్లాడుతూ, ఉద్యమ లక్ష్యం నెరవేరేతనుక సమయంలో దానిని విచ్ఛిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం భారీ కుట్రలు పన్నుతున్నదని, దానిని ప్రజలు నమ్మకూడదని అన్నారు.

పెద్దాపురం తాలూకా ప్రత్యేక ఆంధ్ర కార్యాచరణ సమితి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది శ్రీ కలపాక వెంకటరావుడు ప్రసంగిస్తూ, పార్టీకుమికంగా ఆంధ్రదేశం అభివృద్ధి చెందవలసిందే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి తీరవలసిందన్నారు.

కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ దేవుల పల్లి చినవెంకటరత్న ఉపన్యసిస్తూ, కాంగ్రెసు వాదులు ఇంకా ప్రజలను వంచిస్తూనేవున్నారని అరోపించారు.

కార్యాచరణ సమితి కోశాధికారి శ్రీ దావరి కృష్ణారావు ఎట్టి పరిస్థితులలోను ఉద్యమం నిర్వహణలో దౌన్యత్య చర్యలు తగవని చెప్పారు.

గ్రామోద్యోగుల నాయకులు శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం, శ్రీ కిడిసనమెట్ట వేంకట బలపతిరావు, విద్యార్థి నాయకులు శ్రీ కింతాడ గణపతిరావు కూడా సభలో ఉపన్యసించారు

ఇక్కడ విద్యార్థులు నిరాహారదీక్షలను కొనసాగిస్తున్నారు.

శృంగవరం

పెద్దాపురం, ఫిబ్రవరి 6— తూర్పుగోదావరి జిల్లా కింతవరం పంచాయితీ సమితికి చెందిన శృంగవరంలో మొన్న పంచాయితీ సర్పంచ్ శ్రీ కుర్ర సత్యనారాయణ అధ్యక్షతన బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగినది.

ఎం. ఎల్. ఏ. శ్రీ వదులూరి జోగిరాజు ప్రసంగిస్తూ అల్లర్లకు పూర్తి బాధ్యతప్రభుత్వాదే నన్నారు.

శంఖవరం సమితి ప్రెసిడెంటు శ్రీ సత్యన వెంకట నరసింహారావు ఉపన్యసిస్తూ ప్రత్యేక ఆంధ్ర సాధనకు పరిపూర్ణమంగా కృషి జరుగవలె నన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ కొలా జనార్దనరావు మాట్లాడుతూ, ఎదో ఒక రోజున ప్రత్యేక ఆంధ్ర-తెలంగాణా రాష్ట్రం విభజన తప్పనిసరిదు. ఈలోగా తెలుగు ప్రజలలో కేంద్ర ప్రభుత్వం చీలికలు తేవడం దేనికని ప్రశ్నించారు.

శృంగవరం విద్యార్థి, యువజన సంఘం అధ్వర్యాన జరిగిన ఈ సభలో జిల్లా ఎన్. జి. ఓ.ల సంఘం ప్రెసిడెంటు శ్రీ యర్రమిల్లి వెంకటేశ్వరరావు, ప్రతిపాడు తాలూకా ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షులు శ్రీ గంగాధరం, విద్యార్థి, యువజన సంఘం అధ్యక్షులు శ్రీ జువ్వల వెంకటరావు, కార్యదర్శి శ్రీ విశ్వకుర్తి భాస్కరరావు, కోశాధికారి శ్రీ భీమలింగం వెంకటస్వామి, కన్వీనరు శ్రీ జోకా మునేశ్వరప్రసాద్ కూడా ప్రసంగించారు

ప్రత్యేక రాష్ట్రోద్యమానికి విశాఖ ముస్లింల మద్దతు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 6— ఆంధ్ర ప్రదేశ్ ఉద్యమ, తెలంగాణాలుగా వర్ధిల్లాలని రాష్ట్ర ముస్లిలీగ్ ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఖాన్ విన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

స్థానిక ఎన్. జి. ఓ. క్లబ్బులో నిన్న జరిగిన ముస్లింల సభలో ఆయన ప్రసంగిస్తూ పై విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సంక్షోభానికి రాష్ట్ర విభజనే తుది పరిష్కారమని ఆయన ఉద్ఘాటించారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ ఎం. ఆర్. డీన్ ఈ ప్రజా ఉద్యమంలో చేరవలసిందిగా ఆయన విమర్శించారు.

సభకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం. ఎం. హుస్సేన్ అధ్యక్షత వహించారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోవాలన్న ప్రజాభీష్టాన్ని మన్నించని కేంద్ర ప్రభుత్వ వైఖరిని మాజీ శాసనసభ్యులు శ్రీ ఎ. పి. ధానోజీరావు నిశితంగా విమర్శించారు.

ప్రజల కోర్కెను గురించి వారితో కలసి ఉద్యమంలో పాల్గొంటున్నందుకు ఆయన ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు

ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేవరకు ముస్లిలందరూకూడ ఉద్యమంలో తీవ్రంగా పాల్గొనాలని "అహిల్ హదీసే జమాత్" అధ్యక్షులు మౌలానా మహమ్మద్ సిద్దిఖ్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.

మూడుకోట్ల ఆంధ్రుల కోర్కెను ప్రధాని అంగీకరించాలని విశాఖజిల్లా ముస్లిగ్ అధ్యక్షులు మేజర్ ఎం. ఎ. సుభాన్ విజ్ఞప్తి చేశారు

శ్రీ రాజా రామమోహన్‌రాయ్, విశాఖ మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ బాబూలాల్ ప్రభృతులు కూడా ప్రసంగించారు

సమ్మెచేసున్న ఎన్. జి. ఓలకు విశాఖ ముస్లింల తరపున శ్రీ ఎం. ఎం. హుస్సేన్ రూ 1 110 లు విరాళంగా ఇచ్చారు.

శాసనసభ్యులు శ్రీ ఎం. ఆర్. డీన్ వైఖరిని ఇక్కడ సమావేశమైన ముస్లింలు తీవ్రంగా విమర్శిస్తూ తీర్మానించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన శ్రీ డీన్ తక్షణం తమ పదవికి రాజీనామా ఇవ్వాలని వారు తమ తీర్మానంలో కోరారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమానికి తమ మద్దతు ప్రకటిస్తూకూడా సమావేశం తీర్మానించింది. రాష్ట్ర సిద్ధికోసం ప్రాణత్యాగమైన చేసేందుకు ముస్లిలుసిద్ధంగా వున్నట్టు సమావేశం పేర్కొన్నది.

పశ్చిమగోదావరి జిల్లా నారాయణపురంలో జై ఆంధ్ర కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపులో ఒక భాగం

"రక్షణ లేకుండా పనిలో చేరవద్దు"

రైల్వే కార్మికులకు లోకోరన్నింగ్ సిబ్బంది విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 6— ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ రాజమండ్రి శాఖ సభ్యుల అత్యవసర సమావేశం నిన్న ఇక్కడ శ్రీ ఆర్. పైడయ్య అధ్యక్షతన జరిగింది.

ఇప్పుడు తీవ్రస్థాయిలో ప్రత్యేక ఆంధ్రోద్యమం కొనసాగుతున్నదని ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా ప్రస్తుత పరిస్థితులలో లోకో రన్నింగ్ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఉద్యమకారులనుంచి తగిన సరి రక్షణ కల్పించడంలో రైల్వే అధికారులు విఫలులైనట్లు పేర్కొంటూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ఉద్యోగ విధులను నిర్వహిస్తున్న లోకో రన్నింగ్ ఉద్యోగులను ఉద్యమకారులు ఏదేదో విచిత్ర రీతుల బెదిరిస్తూన్నారని, ఈ కారణాన తగినంత రక్షణలేకుండా నాహస్తిని పనిలో ప్రవేశించవద్దని ఉద్యోగులకు ఆదేశం ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవలసి వచ్చినట్లు తీర్మానంలో తెలిపారు. డ్యూటీలోవున్న కార్మికులవల్ల సి. ఆర్. పి. దళాలు అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తూ సమావేశంలో మరొక తీర్మానం చేశారు.

ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడానికి చర్యలు

—ఉండి పౌరుల, విద్యార్థుల కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, ఫిబ్రవరి 6—ప్రత్యేక ఆంధ్రోద్యమం ఉప్పెరుగాయం దాల్చిన కారణంగా ఆర్. టి. సి. బస్సులన్నీ రద్దుకాగా, ప్రయాణికులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు.

భీమవరం నుంచి ఆకివీడుకు పెంపో సర్వీసు నడుపుతున్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా వున్నందు పెంపో సర్వీసువారు వారి ఇష్టంవచ్చిన రేట్లు వసూలుచేస్తున్నారు.

ఈ సంగతిని గ్రహించిన ఉండి విద్యార్థులు, గ్రామస్థులు కలసి, అన్ని పెంపోలను ఉండి బస్సుస్టాండ్‌లో ఆపుచేయించి, వివిధ ప్రదేశాలకు రేట్లను నిర్ణయించారు.

ఉండి పౌరులు, విద్యార్థుల కృషికి ప్రయాణికులు హర్షం వెలిబుచ్చారు.

గుమ్ములూరులో సభ

ఆకివీడు, ఫిబ్రవరి 6— ఇక్కడకు మూడు మైళ్ళ దూరానవున్న గుమ్ములూరులో పంచాయితీ సర్పంచ్ శ్రీ మల్లారెడ్డి అధ్యక్షతన "జై ఆంధ్ర" జెండాను ప్రతిష్ఠించారు

ప్రత్యేక ఆంధ్రను కోరుతూ సుమారు రెండు వేల మంది ఊరేగింపు జరిపారు.

స్థానిక యువజన సంఘం అధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభకు శ్రీ మల్లారెడ్డి లేపిగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆంధ్ర ప్రాముఖ్యత గురించి పలువురు పెద్దలు సభలో ఉపన్యసించారు.

రైతు ఆదర్శం

ఆకివీడు, ఫిబ్రవరి 6— పశ్చిమ గోదావరి జిల్లా, చెరుకు మిల్లి గ్రామ రైతు శ్రీ దాట్ల వెంకట్రాజు మామూలు శ్రీ జగన్నాథరాజు ఎన్. జి. ఓ. లకు ఏప్రిల్ నెల సాగినంతకాలం నెలకు ఏడు బస్తాల ధాన్యం ఇవ్వడానికి నిర్ణయించారు.

ఆకివీడులో ముస్లింల ఊరేగింపు

ఆకివీడు, ఫిబ్రవరి 6—ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ఆకివీడు ముస్లింలు మొన్న గొప్ప ఊరేగింపు జరిపారు.

స్థానిక ముస్లిమ్ పెద్దలు మహమ్మద్ బషీరుతులా వకీల్, మహమ్మద్ రియాజుద్దీన్ అధ్వర్యాన పెద్ద మసీదు వద్దనుంచి హౌట్టి శ్రీ రాములు విగ్రహంవద్ద వున్న ప్రత్యేక ఆంధ్ర శిబిరం మీదుగా ఎల్లలమంతా "జై ఆంధ్ర", "ప్రత్యేక రాష్ట్రం రావాలి", "సి ఆర్. పి. గో బాక్" అనే నినాదాలతో ఊరేగింపు జరిపారు.

ఆకివీడు ఎంపాయితీ సర్పంచ్ శ్రీ వీరమల్లు రామకృష్ణారావు, డి పెన్యూగా విడుదలయిన శ్రీ మోటుపల్లి సత్యనారాయణరావు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఆకివీడులో వున్న మసీదు లప్పంటిలోను ప్రార్థనలు చేస్తున్నారు.

ఎన్. జి. ఓ.లకు సహాయం

ఆకివీడు, ఫిబ్రవరి 6— పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమితికి చెందిన చెరుకుమిల్లి పంచాయితీ సర్పంచ్ శ్రీ దాట్ల వెంకట విశ్వనాథరాజుద్వారా 50 బస్తాల ధాన్యం, పెనుమంట్ర సర్పంచ్ శ్రీ కలిదిండి గోపాలరాజు అధ్వర్యాన 80 బస్తాల బియ్యం, అమలాపురం సర్పంచ్ శ్రీ కనుమూరి వెంకట రామకృష్ణంరాజు అధ్వర్యాన 15 బస్తాల బియ్యం, జువ్వలపాలెం సర్పంచ్ శ్రీ గొంతరాజు బలరామరాజు అధ్వర్యాన 40 బస్తాల ధాన్యం, ఏలూరువారు సర్పంచ్ శ్రీ మంతెన అప్పలరాజు అధ్వర్యాన 50 బస్తాల ధాన్యం గ్రామస్థుల సహకారంతో భీమవరం తాలూకా ఎన్. జి. ఓ. లకు అందచేశారు.

తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి శ్రీ ఫిలిప్‌సన్ ఈ సహాయం అందించినవారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

పాలకొండ తాలూకా జై ఆంధ్ర కార్యాచరణ సంఘం

పాలకొండ, ఫిబ్రవరి 6—శ్రీకాకుళంలో జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ, పాలకొండ జై ఆంధ్ర తాలూకా కార్యాచరణ సంఘం సి. ఆర్. పి. వి వెంటనే ఉపసంహరించాలని గవర్నరుకు విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్‌లో సమాంచేసిన ఆంధ్ర లెజిస్లేటర్లను తమ తమ ప్రాంతాలకు వెంటనే పంపించవలసిందని ఈ సంఘం హైదరాబాద్‌లోని విద్యార్థి నాయకులను కోరింది.

ఏజయవాడ, ఫిబ్రవరి 6— విజయవాడ సత్యనారాయణపురం రైల్వే కాలనీనుంచి దాదాపు వెయ్యిమంది మహిళలు,స్టూడెంట్స్ రిక్రియేషన్ క్లబ్బు అధ్వర్యాన విజయవాడ ముఖ్యమైన వీధులగుండా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నినాదాలు చేస్తూ ఊరేగింపుజరిపారు.

"సుదీర్ఘమైన పోరాటానికి సిద్ధంకావాలి"

శ్రీ రోశయ్య విజ్ఞప్తి

తెనాలి ఫిబ్రవరి 6— "కేంద్ర ఎఱుత్వం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి గొడవంగా అంగీకరించేటట్టులేదు. వెంతోవంగా అంగీకరింపకపోయినా అయిష్టంగానైనా ఒప్పుకునేటట్టు లేదు. తమక మనల శాంతియుత దీర్ఘకాల పోరాటంద్వారా రాష్ట్రాన్ని సాధించుకోవాలి. ఆంధ్రజాతి అందుకు సిద్ధంకావాలి" అని శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనచేస్తూ పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా ప్రకటించారు:

"ఆంధ్రజాతి సి. ఆర్. పి. వి వెనుకకు పిలిపించమని కోరుతుంటే శ్రీమతి ఇందిరాగాంధి అందుకు అంగీకరింపకపోగా,సందర్భశుద్ధికూడ లేకుండా పోరాడుతున్న ప్రజల్ని తిట్టడం సి ఆర్. పి వి క్షామించారు. ఇది ఆంధ్రజాతిని హేళనచేయడం తప్ప వేరుకాదు. ప్రజాభిమానంలేని ప్రజలమధ్యకు వెళ్ళలేని సమస్యవాదులను అక్కున జేర్చుకుని మంతనాలాడుతూ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతున్న 18 మంది ప్లానుమెంటు సభ్యుల సంయుక్త విజ్ఞాపనను అందుకువేందుకు నిరాకరించడం ఆంధ్రజాతివల్ల శ్రీమతి గాంధికి వున్న కోపాన్ని వెల్లడిస్తున్నది.

"ఒకవైపున ప్రత్యేక రాష్ట్ర నిర్మాణంతో సహా సమస్త విషయాలు చర్చించుకొనవచ్చునంటూ పేరొకవైపున ఆంధ్రోద్యమ నాయకులను మూక ఉన్మాదిగా అరెస్టులు చేయడం, శ్రీలపై లాఠీచార్జీలు జరిపించడం సమస్య ఎరిష్కారానికి ఏ రకంగా దోహదపడుతుందో తెలియకున్నది."

"విభజన జరిగితేనే రాష్ట్రంలో ప్రశాంతి"

పశ్చిమ గోదావరిజిల్లా న్యాయవాదుల సమాఖ్య హెచ్చరిక

ఏలూరు, ఫిబ్రవరి 6— పశ్చిమ గోదావరిజిల్లా న్యాయవాదుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఉప్పు రామారావు ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"ఇటు ఆంధ్రప్రాంతంలోను, అటు తెలంగాణా ప్రాంతంలోను ప్రజలు రాష్ట్ర విభజనను కోరుతున్నారన్న విషయం సందేహాతీతంగా రుజువైనది. సి. ఆర్. పి. తుపాకులకు, మిలిట

"సాధారణ పరిస్థితులను కేంద్రమే నెలకొల్పాలి"

తెనాలిలో శ్రీ జి. విశ్వనాథన్ సూచన

ఆంధ్ర సంఘర్ష సమితి ఆధ్వర్యాన సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 6— "ఆంధ్రదేశంలో నేడు కొనసాగుతున్నది ఆక్షరాల ప్రజా ఉద్యమమే. ఎవరో కొందరు స్వార్థపర వర్గాలు లేదా భూస్వామ్య శక్తులు తమ స్వార్థకోసం డబ్బు పంచేలతో సృష్టించారనడం మూర్ఖత్వం మాత్రమే కాదు. న్యాయసమ్మతమయిన ఆంధ్ర ప్రజల ప్రగాఢ వాంఛను కించపరచడమే అవుతుంది" అని డి. ఎం. కె. పార్లమెంటు సభ్యులు శ్రీ జి. విశ్వనాథన్ కేంద్ర పార్లమెంటరీ పార్టీ ప్రతినిధిగా ఆంధ్రదేశంలోని ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని పరిశీలించడంకోసం జరుపుతున్న ఎర్పాటు పంథర్భంగా విన్న గుంటూరు జిల్లా తెనాలి వచ్చినపుడు "ఆంధ్రజ్యోతి" విలేకరికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వక్కాణించారు.

తన ఇరుగుపొరుగున వున్నందువల్ల ఆంధ్రలోని సమస్యలన్నీ డి. ఎం. కె. ప్రగాఢమయిన శ్రద్ధాసక్తులను కనపరచడం సహజం అని శ్రీ జి. విశ్వనాథన్ పేర్కొన్నారు.

నేటి ప్రజా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తప్పక ప్రత్యేకాంధ్రను ఇస్తుందని, తప్పక వస్తుందని ఆయన అన్నారు.

సాధారణ పరిస్థితులు నెలకొంటేనేకాని సంప్రతింపులు జరపలేమని కేంద్రం ప్రకటిస్తున్నదని, సాధారణ పరిస్థితులు నెలకొల్పవలసినది కేంద్ర ప్రభుత్వమేనని. నేడు ఆంధ్రలో వున్న సి. ఆర్. పి. మిలిటరీ తక్షణ భద్రతాచర్యలను వెంటనే ఉపసంహరించి, నాయకులను విడుదలచేసి, సంప్రతింపులకు వారిని ఆహ్వానిస్తే దానంతట అదే ప్రశాంతి నెలకొంటుందని శ్రీ విశ్వనాథన్ సూచించారు.

అంతకుముందు శ్రీ విశ్వనాథన్ వివిధ ప్రజాసంస్థల వీడు సమర్పించిన వినతిక పత్రం స్వీకరించి, వారితో ఆంధ్రోద్యమానికి సంబంధించిన వివిధ వివరాల గురించి చర్చలు జరిపారు.

శ్రీ కె.జి. ముదుగేశన్, శ్రీ సి. ఆర్. సుబ్బుజన్ మొదలయిన డి.ఎం.కె. ప్రముఖ నాయకులుకూడా శ్రీ విశ్వనాథన్ వెంట పర్యటనలో వున్నారు.

ఆంధ్రోద్యమంపై వివరంగా తెలుసుకునేందుకు తమ ప్రతినిధిని పంపిన డి.ఎం.కె. పార్టీకి, ప్రతినిధిగా వచ్చిన శ్రీ జి. విశ్వనాథన్‌కు తెనాలి ప్రజల తరపున ఎం.ఎల్.ఏ, బార్ ప్రెసిడెంటు శ్రీ యడ్లపాటి వెంకట్రావు కృతజ్ఞతను తెలియచేశారు.

శ్రీ విశ్వనాథన్ గౌరవార్థం ప్రముఖ హ్యూమనిస్టు శ్రీ గురిజాల సీతారామయ్య విందుచేశారు.

సంఘర్ష సమితి బహిరంగ సభ

తెనాలి, ఫిబ్రవరి 6— "ఈరోజు వరకు శాంతియుతంగా న్యాయమైన తమ హక్కులకోసమే ఆంధ్రుల ఉద్యమం నడచింది. ఈ ప్రజా ఉద్యమాన్ని గుర్తించి వెంటనే ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తూ ప్రకటించకపోతే మొత్తం భారత ఉద్యమంగానే ప్రత్యేకాంధ్ర నిర్మాణానికి జనసంఘంమహా విప్లవాన్ని ప్రారంభిస్తుంది. "గరీబీ హటావో" నినాదంతో గద్దెనెక్కిన శ్రీమతి ఇందిరా గాంధి 'ఇందిరా హటావో' అనే నినాదంతో దించుతామని జనసంఘం నాయకులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మొన్న ఇక్కడ భారతీయ యువజన సంఘం ఆంధ్ర సంఘర్ష సమితి తెనాలి శాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో హెచ్చరించారు.

శ్రీ ఆలపాటి మల్లికార్జునరావు ప్రారంభంలో సభకు అధ్యక్షత వహించగా పరుచూరి గుంటూరు బారబర్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ తిల్లం వెంకటరాజారావు అధ్యక్షతవహించారు.

ఇంతవరకు ఎవరికీవారుగా జరుపుతున్న ఉద్యమాన్ని "రాష్ట్రసాధన సంయుక్త సమితి" పేరుతో ఒకే ఐక్యకార్యాచరణ సమితి ఏర్పడినదని దీని కొక రూపు మివ్వడంలో సహకరించిన కాంగ్రెసువాదులకు ముఖ్యంగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ధన్యవాదాలను తెలిపారు.

"ఆంధ్రుల బియ్యం తింటూ, ఆంధ్రుల నీరుతాగుతూ, ఆంధ్రుల గాలిపీలుస్తూ ఆంధ్రోద్యమానికి వెన్నుపోటు పొడిచే గూడుపుఠాణీ అధికారులు ఇకనైనా ఉద్యమంలో చేరాలి లేకపోతే వారి ఇండ్లో పొయ్యిలు గుడు, ఒజారులో తిండి దొరకదు, తహశీల్దార్లకు, ఆర్. డి. ఓ. లకు కూడా ఇది వర్తిస్తుంది. సి. ఆర్. పి కి కూడా సోషల్ బాయ్‌కట్ చేస్తాం" అని ఆయన హెచ్చరించారు.

కాసనమండలి సభ్యుడు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి మాట్లాడుతూ, స్వరాజ్యాన్ని అహింసా మార్గాన్న సాధించుకున్నాం కాని స్వరాష్ట్రానికి మాత్రం పోరాటం తప్పదన్నారు. విజయమో, వీరస్వర్గమో తేలాలన్నారు.

పట్టణ సర్వశ్రీ జి. వి. ఎల్. నరసింహారావు, టి. రామదాస్యుడు, జూపూడి హేమవతి, మాదినేని వెంకటేశ్వర్లు, ఎల్. వి. పి. ఆర్. పిరబేశ్వరశర్మ, ఈదర కుటుంబరావు, టి. అనంతాచారి మొదలయిన ప్రముఖులు కూడా ప్రసంగించారు.

భారతీయ జనసంఘం కన్వీనర్ శ్రీ చుండూరు నాగేశ్వరరావు తొలుత స్వాగతం పలికారు. శ్రీ టి. రాజగోపాలం వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

పెదపాలెంలో సభ

తెనాలి, ఫిబ్రవరి 6— ఇక్కడికు సమీపాన వున్న పెదపాలెంలో 'ఆంధ్రసేన' ఆధ్వర్యాన శ్రీ వాసిరెడ్డి మీనయ్య అధ్యక్షతన మొన్న బహిరంగసభ జరిగింది. కాసన సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకట్రావు, అమృతలూరు సమితి అధ్యక్షులు శ్రీ దావులూరు రామమోహనరావు, ఆంధ్ర ప్రజాపరిషత్తు నాయకులు శ్రీ ఎన్. వీ రాఘవరావు, శ్రీమతి జి కృష్ణకుమారి మొదలగు ప్రముఖులు ప్రత్యేకాంధ్ర సత్వర నిర్మాణావశ్యకతను గురించి వుపన్యసించారు.

డి.ఎం.కె. మంత్రివర్గంపై చేసిన అవినీతి ఆరోపణలగురించి పరిశీలన జరపడానికి కమిషన్‌ను నియమించాలన్న అభ్యర్థనపై సత్వరమే నిర్ణయాన్ని తీసికొనాలని తమిళనాడు కాంగ్రెసు కమిటీ కార్యవర్గం కోరినట్టు మద్రాసు వార్త.



విజయవాడలో మంగళవారంనాడు జరిగిన మేధావుల సభలో ప్రసంగిస్తున్న డి. ఎం. కె. పార్లమెంటరీ ఉపనాయకుడు శ్రీ జి. విశ్వనాథన్

భీమవరం తాలూకాలో ఆది ఆంధ్రుల, క్రైస్తవుల మద్దతు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఫిబ్రవరి 6— భీమవరం తాలూకాలోని సుమారు వెయ్యిమంది ఆది ఆంధ్రులు, క్రైస్తవులు ఆంధ్ర పతాకాలతో నినాదాలు చేస్తూ ఇక్కడ పెద్ద ఊరేగింపు, సభ జరిపారు. ఈ సమావేశానికి స్త్రీలు ఎక్కువ మంది హాజరై జై ఆంధ్ర నినాదాలు చేస్తూ, ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు శాంతియుతంగా ఉద్యమం కొనసాగించవలెనని తీర్మానించారు. రెవరెండు రాజారావు, శ్రీ సుందరరావు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్స్

ఆల్ ఇండియా ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సంఘం పశ్చిమగోదావరిజిల్లా బ్రాంచివారు డాక్టరు కె.వి.బి రాజు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై, ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో అసువులుబాసినవారికి జోహార్లు అర్పించి, రెండు నిమిషాలు మౌనంపాటించారు. అనంతరం డాక్టరు శ్రీనివాసులురెడ్డి మొదలైనవారిని అరెస్టు చేసినందుకు తమ నిరసన తెలుపుతూ, వారిని, తక్కినవారిని వెంటనే విడుదలచేయవలసినదిగాను, ఆంధ్ర ప్రాంతంలోని సి.ఆర్.పి దళాలను, సైన్యాలను ఉపసంహరించవలసినదిగా, ఇటీవల జరుపబడిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ జరిపించవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. డాక్టరు కె.వి బి. రాజు అధ్యక్షులుగా ఒక కార్యాచరణ సంఘం ఏర్పాటు చేశారు.

ఆర్.టి.సి. సిబ్బంది ఆదర్శం

ఇటీవల పశ్చిమ గోదావరి (జిల్లా) డివిజనులో ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో జరిగిన పోలీసు కాల్పులలో చనిపోయిన వీరుల కుటుంబాలకు సహాయపడవలసిన అవసరతను స్వాభిక డిపో మేనేజరు శ్రీ షేకు జహీరుద్దీను సూచనను పురస్కరించుకొని ఆర్. టి. సి. సిబ్బంది డిపో ఎ. డి. సి. ద్వారా తమంతట తాము విరాళంగా ఇచ్చిన 250 రూపాయలు మేనేజరుకు అందజేయగా, శ్రీ జహీరుద్దీను ఆ సొమ్మును డివిజనల్ కంట్రోలరు శ్రీ రామకృష్ణారావుకు అందించి వెంటనే మృతవీరుల కుటుంబాలకు ఇప్పించవలసినదిగా కోరారు.

ఆంధ్ర టీచర్సు యాక్షన్ కమిటీ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 6— ప్రత్యేకాంధ్రోద్యమం సందర్భంగా ఇప్పటివరకు వచ్చినతీర్మానాలను సమీక్షించి భావికార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఆంధ్ర టీచర్సు యాక్షన్ కమిటీ సమావేశం నవంబరు తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడి కాకాని టీచర్సు గిల్డు హోంలో జరుగుతుందని ఎ. టి. ఎ. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు తెలియచేశారు.

రాజమండ్రిలో మద్రాసు-హౌరా జనతా నిలిపివేత

రైల్వే ఆఫీసు, లోకోషెడ్‌లవద్ద స్త్రీలతోసహా 50 మంది పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 6— రైల్వేలోకోషెడ్, ఇతర రైల్వే ఆఫీసులవద్ద మహిళలతోసహా 50 మంది నిన్న పికెటింగ్ చేశారు.

మొన్న రాత్రి 11.00 గంటలకు ఇక్కడకు రావలసిన మద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ నిన్న ఉదయం 6.30 గంటలకు రాజమండ్రి స్టేషన్‌కు వచ్చింది. అది ఇక్కడనుంచి నిన్న సాయంత్రం 4.00 గంటలకు బయలుదేరింది

ఆ రైలులో దాదాపు 12 వందల మంది ప్రయాణీకులు వున్నారు. రైళ్ళను రద్దుచేస్తున్నట్టు మొన్న రాత్రి పొద్దుపోయిన తర్వాత ఇక్కడకు వార్త అందిన దృష్ట్యా రాజమండ్రిలో నిన్న ఉదయం ఇంజన్ డ్రైవర్ మారాడు.

తమ కుటుంబాలకు తగిన భద్రత లేదన్న కారణంగా ఈ సెక్షన్‌లో గార్డులు పనులకు రావడం లేదని తెలుస్తున్నది.

రైలు ప్రయాణీకులకు ఆంధ్ర సేవ, యంగ్‌టర్క్స్ వలంటీర్లు ఆహార పొట్లాలు, రొట్టెలు, ఎట్టు వంచిపెట్టారు. ఏటిపై రాజమండ్రి హోటల్ యజమానుల సంఘం, రాజమండ్రి రైల్వే స్టేషన్ అధికారులు పరస్పరచేశారు.

ఆలమూరు తాలూకా కార్యాచరణ సమితి

తాపేశ్వరం, ఫిబ్రవరి 6— ఆలమూరు తాలూకా ఆంధ్ర కార్యాచరణ సమితి అధ్యక్షుడుగా మండపేట మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. వీరరాజు ఎన్నికైనారు.

కార్యదర్శిగా నర్సిపూడికి చెందిన శ్రీ చల్లా అన్నపూర్ణయ్యను, కోశాధికారిగా శ్రీ వల్లూరి సుబ్బారావును, శ్రీ ఉప్పలపాటి సత్యనారాయణమూర్తి సహా 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడేవరకు ఉద్యమాన్ని తీవ్రతరంచేయాలని, సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లకు సహాయం చేయాలని కార్యాచరణ సమితి నిర్ణయించింది.

వ్యాపారులకు శ్రీ వల్లూరి రామకృష్ణచౌదరి విజ్ఞప్తి

సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓ. లకు ఉదారంగా సహాయం చేయవలసిందిగా కాసన సభ్యుడు శ్రీ అల్లూరి రామకృష్ణచౌదరి విన్న వ్యాపారులకు, ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సమ్మెను కొనసాగించాలని ఎన్. జి. ఓ. లు నిర్ణయించినందుకు వారిని అభినందించారు.

ఫిబ్రవరి నెలకు ఎన్. జి. ఓ. లకు 60 వేల రూపాయల మేరకు సహాయం చేయడానికి మండపేట కార్యాచరణ సమితి కన్వీనర్ డాక్టర్ వి. కె. వి. ఆర్. చౌదరి ఏర్పాటుచేశారు.

స్వాతంత్ర్యయోధుడు శ్రీ నాయుడు నరసింహారావు కుమార్తెలు ప్రభావతి, వసుంధరాదేవి, భారతి రంగా, శ్రీ పేరుపూడి సత్యనారాయణగార్లు రిలే నిరాహారదీక్ష చేశారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 6— స్థానిక ఎస్. ఆర్. ఆర్. కళాశాలపై ప్రముఖ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం కార్యాచరణసంఘ అధ్యక్షులు శ్రీసుధాకర్, కార్యదర్శి శ్రీ ఎపాద్ నాయకత్వాన పట్టణంలో ఊరేగింపు జరిగింది.

ఊరేగింపులో ప్రస్తుత విద్యార్థులు, పూర్వవిద్యార్థులు, అధ్యాపకులు మొత్తం వెయ్యిమంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజనకు మహావిదర్భరాజ్య సంఘర్ష సమితి మద్దతు

నాగపూర్, ఫిబ్రవరి 6— మహావిదర్భ రాజ్య సంఘర్ష సమితి కేంద్ర కార్యవర్గం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి తన పూర్తి మద్దతు తెలియజేశారు

ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ విశ్వేశ్వరరావు (ఎం. ఎల్ ఎ) నిన్న ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, మహావిదర్భ రాజ్య సంఘర్ష సమితి కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమై ఆంధ్ర, తెలంగాణా ప్రత్యేకరాష్ట్రాల ఏర్పాటును ఒకేసారి ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది.

విదర్భ ప్రాంతంలోని జిల్లా కేంద్ర పట్టణాలన్నింటిలోను విదర్భ ఉద్రిక్త బొమ్మలను నెలకొల్పాలని నిర్ణయిస్తూ ఈ కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

ఈ పత్రికాగోష్ఠికి హాజరయిన పార్వర్డ్ బ్లాక్ నాయకుడు శ్రీ జె. బి. ధోబే మాట్లాడుతూ, మహావిదర్భ సంఘర్ష సమితి ముంబాయిదా రాజ్యాంగం దాదాపు నిర్దిష్టమైనదని, త్వరలో ప్రకటించగలమని చెప్పారు.

శ్రీ అద్వానీ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ విభజనకు జనసంఘ మద్దతు జాతీయ సమైక్యత కావాలన్న తమ ఎదానికి విరుద్ధంకాదని జనసంఘ్ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ ఎల్. కె అద్వాని నిన్న కాన్పూర్‌లో చెప్పారు.

ఇది దేశంలో వేర్పాటు ధోరణులకు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌ను మూడు రాష్ట్రాలుగా విభజించాలన్న వాదనను బలపరచదా? అని ప్రశ్నించగా జనసంఘ్ మహాసభలో ఈ అంశానికి సంబంధించి పూర్వాపరాలను పరిశీలించగలమని శ్రీ అద్వాని చెప్పారు.

శ్రీ అద్వాని 9వ తేదీన జనసంఘ్ అధ్యక్షపదవిని స్వీకరిస్తారు.

కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం పనిచేయని స్థితి

ఉద్యోగుల సమ్మె కారణంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఫిబ్రవరి 6— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా, పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలో పనిచేస్తున్న ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులు, సిబ్బంది యావత్తు నిన్నటి నుంచి సమ్మె ప్రారంభించడంతో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి చెందిన మొత్తం నాలుగు యూనిట్లు మూతపడ్డాయి.

అన్ని తరగతులకు చెందిన తెలంగాణా సిబ్బంది సమ్మెలో ప్రవేశించారు. ఆంధ్ర ప్రాంతానికిచెందిన గజెటెడ్ అధికారులు రెండురోజులపాటు మూకుమ్మడి సెలవు పెట్టారు. ఆంధ్రకు చెందిన జూనియరు ఇంజనీర్లు లోగడనుంచే విరవధిక సమ్మె చేస్తున్నారు.

రాష్ట్ర విభజనను ప్రకటించడంలో జరుగుతున్న కాలయాపనపట్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకుచెందిన అన్ని తరగతుల వారిలో పెరుగుతున్న విరక్తిని, ఆందోళనలో వివక్షతారాహిత్యంగా సి. ఆర్. పి. వారు కాల్పులు జరపడంపట్ల ఆగ్రహాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపట్టికి కొనివచ్చే ఉద్దేశంతో ఈవర్గ గెకొన్నట్టు సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ శ్రీ ఎస్. జంగయ్య తెలియజేశారు.

నాగ విద్రోహుల ఆకస్మికపు దాడి

ఇంఫాల్, ఫిబ్రవరి 6— ఇంఫాల్-దిమాపూర్ రోడుమీద కరాంగ్ సమీపాన ఫిబ్రవరి మూడవ తేదీన నాగ విద్రోహులకు పరిహద్దు భద్రతాదళం సభ్యులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఎనమండుగురు మరణించినట్టు ఇక్కడికి నిన్న ఆలస్యంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి

ఈ సంఘర్షణలో మరణించినవారిలో అయిదుగురు జవాన్లు, మిగిలిన ముగురు నాగ విద్రోహులు. మరి నలుగురికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

హారు నిజమైన ఉపయోగదారులైనట్లో
ఇంపోర్టెడ్ బాల్, రోలర్ & టేపర్ బేరింగ్స్-ఎస్ టి సి
కంట్రోల్డ్ రేటులకు
దిగువ వారినుండి పొందగలరు
ధిరాజ్‌లాల్ మొరార్జి
(స్థాపితం : 1937)
37-ఎ, నరిందర్ స్ట్రీట్, బొంబాయి-3
ఫోనులు: 323283-323785-323786
గ్రామ్స్ : "SELFMADE"
టెలెక్స్ : 011-2848.

గమనిక

ప్రజలకు ఇందుమూలముగ తెలియజేయునది ఏమనగా "శ్రీ అంతర్వేది లక్ష్మీ నరశింహస్వామి ఉత్సవములకు వెళ్ళబోవు యాత్రికులు తమ స్వంత ఏర్పాటులు చేసికొనవలెనని కోరడమైనది. జిల్లా కలెక్టరు వారి ప్రకటన రీత్యా, ప్రస్తుత ఆందోళనరీత్యా, పై విజ్ఞప్తి చేయడమైనది నర్సాపురం మునిసిపల్ ఏరియాలో ప్రస్తుత ఆందోళన రీత్యా యాత్రికులకు ఏ విధమైన సదుపాయములు చేయనందులకు ఎంతయు చింతించుచున్నాము.

(సం) చెరుకూరి లక్ష్మణరావు,
చైర్మన్,
మునిసిపల్ కౌన్సిలు.

నర్సాపురం,
5-2-73.

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు

దిగువ తెలియపర్చబడిన ఉద్యోగములకు విజ్ఞప్తిపత్రములో వున్న దరఖాస్తులు 26-2-73 తేదీనాటికి లేదా అలాపొగిన రిజిస్ట్రార్‌కు చేరునట్లు కోరబడుచున్నవి. రు. 10/-లకు క్రాస్ చేయబడిన పోస్టలు ఆర్డరు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించిన బ్యాంకు రశీదు ప్రతి దరఖాస్తుతోను జతపర్చాలి.

	ఉద్యోగము	ఉద్యోగముల సంఖ్య	స్కేలు
1.	లైబ్రేరియన్	1	రు. 1000-50-1500,
2.	హిస్టరీ & ఆర్కియాలజీలో లెక్చరర్	1	రు. 400-40-800-50-950
3.	అప్లయిడ్ ఫిజిక్స్‌లో లెక్చరర్	1	రు. —డిటో—
4.	మినరల్ ప్రాసెస్ ఇంజనీరింగ్‌లో లెక్చరర్	1	రు. —డిటో—
5.	అనాలిస్టు	1	రు. —డిటో—
6.	సీనియర్ ఫెల్లోషిప్స్ :		
	ఫిజిక్స్	3	రు. 500/- ఫిక్స్‌డ్ మొత్తము
	బోటనీ	2	రు. 500/-
	జియాలజీ	2	రు. 500/-
7.	జూనియర్ ఫెలోషిప్స్:		
	ఫిజిక్స్	3	రు. 300/-
	బోటనీ	4	రు. 300/-
	జియాలజీ	2	రు. 300/-
8.	టెక్నీషియన్ (క్లినికల్ కెమిస్ట్రీ లేబరేటరీ)	1	రు. 160-10-260-12-320
9.	కాంపౌండర్		రు. 90-6-150-7-192

అర్హతలు:

1 లైబ్రరేరియన్ ఉద్యోగమునకు :
ఎ) ఫస్టు/సెకండ్‌క్లాసు ఎం.ఎ/ఎం.ఎస్‌సి /ఎం.కామ్ డిగ్రీ వస్త్ర వస్టు లేదా సెకండ్ క్లాసు బి. లైబ్ర. ఎస్.సి. లేదా లైబ్రరీ సైన్సులో డిప్లొమా ఎం. లైబ్ర సైన్సులో డిగ్రీ ప్రాధాన్యతగల అర్హత అయివున్నది.
బి) యూనివర్శిటీ లైబ్రరీలో లైబ్రరేరియన్‌గా కనీస 10 సంవత్సరములు అనుభవము లేదా బాధ్యతగల ప్రొఫెషనల్ కెపాసిటీలో పనిచేస్తూ వుండాలి.
సి) గుర్తింపబడిన రిసెర్చి అనుభవము లేదా స్పెషల్ ప్రాజెక్టుపై పద్యం.

2. లెక్చరరు ఉద్యోగమునకు
సంబంధించిన సబ్జెక్టులో ఫస్టు లేదా హైసెకండ్ క్లాసు మాస్టర్స్ డిగ్రీ.

3 అనాలిస్టు ఉద్యోగమునకు
కెమిస్ట్రీలో ఎం. ఎస్‌సి. ఫస్టు క్లాసు/హై సెకండ్ క్లాసు, సిలికేట్ అనాలిసిస్‌లో ఒకటి లేదా రెండు సంవత్సరముల అనుభవము మరియు పెక్ట్రోఫోటోమీటర్, ఫ్లేమ్‌ఫోటోమీటర్, పోలారోగ్రాఫ్, స్పెక్ట్రోగ్రాఫ్ మరియు ఎక్స్-రే డిఫ్రాక్షన్ ఉపయోగించుతూ అనాలిటికల్ టెక్నిక్స్‌తో పనిచేయడము.

4 సీనియర్ ఫెల్లోషిప్స్
సంబంధించిన సబ్జెక్టులో డాక్టరేటు లేదా ఒరిజినల్ మరియు ఇండిపెండెంట్ రిసెర్చికొరకు అభిరుచి కలిగి రిక్వయిర్డ్ జర్నల్స్‌లో డాక్టరేట్‌కు సమానమైన ఎమినెంట్ రిసెర్చి పద్యం. దాటినీ సీనియర్ ఫెల్లోషిప్స్‌కు ప్లాంట్ సైటోజెనెటిక్స్‌లో రిసెర్చి అవసరం.
వయస్సు : 40 సంవత్సరములకు పైబడికుండా.

5 జూనియర్ ఫెల్లోషిప్స్ కొరకు :
సంబంధించిన సబ్జెక్టులో పస్టుక్లాస్ మాస్టర్స్ డిగ్రీ మరియు రిసెర్చి కొరకు కొంత అనుభవము. వయస్సు : 35 సంవత్సరములకు పైబడికుండా.

6. టెక్నీషియన్ ఉద్యోగమునకు
ఎ) ఎస్. ఎస్. ఎల్. సి
బి) మెడికల్ డిపార్టుమెంటు యొక్క లాబరేటరీ టెక్నీషియన్స్ కోర్సులో సర్టిఫికెటు.

7. కాంపౌండరు ఉద్యోగమునకు :
1) ఎస్. ఎస్. ఎల్. సి లో పాసు
2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నిర్వహింపబడిన కాంపౌండర్సు పరీక్ష పాసైనట్లు సర్టిఫికేటు లేదా ఫార్మసీ పరీక్షలో డిప్లొమా.
వయస్సు 30 సంవత్సరములకు పైబడికుండా.

దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరములు స్వంత చిరునామా కలిగి స్టాంపు అంటించబడిన కవరు మరియు ఒక రూపాయకు స్టేట్ బ్యాంకు చలాను లేదా క్రాస్ చేయబడిన పోస్టలు ఆర్డరు అభ్యర్థనతో పాటు జతపరచి శ్రీ పి. హనుమంతరావు, డిప్యూటీ రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికి వ్రాయాలి. ఉద్యోగములు భర్తీచేయుట లేక చేయకుండుటకు అధికారము యూనివర్శిటి రిజర్వుచేసుకొనివున్నది. దరఖాస్తు పెట్టబడివున్న కవరుపై "Application for appointment to the post of....." అని వ్రాయవలయును.

(సం) యం. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రార్.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఫిబ్రవరి 6— 1972 నవంబరులో ఆంధ్రయూనివర్శిటీవారు నిర్వహించిన ఈ దిగువ సుదహరించిన ఎలక్ట్రికల్ పరీక్షలకు హాజరైన అభ్యర్థుల రిజిస్టర్ నెంబరు :

బి. ఇ. IV
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష : 650 53 54 55 57 58 59 60 61 62 63 64 65 66 69 70 71

656 నెంబరుకలిగిన అభ్యర్థి ఎలక్ట్రికల్ టెక్నాలజీ II (ప్రాక్టికల్) సబ్జెక్టు మినహా మిగిలినవాటిలో కృతార్థుడయ్యాడు

652 నెంబరుకలిగిన అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి !
మళ్లీ మళ్లీ కూడాలనిపించే చిత్రం

పద్మశ్రీ పిక్చర్స్
కోడుకు కోడలు

9-2-73 మ్యాటినీతో ప్రారంభం
విజయవాడ — శేష్‌మహల్
గుంటూరు — లిటిల్ కృష్ణా
తెనాలి — రాజ్యం పిక్చర్ పాలెస్
మానవతా
(ఈస్టమన్‌కలర్)
రాధా సలూజా, స్వరూప్ దత్
మ్యూజిక్ :
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

రిలీజ్ : శ్రీ విజయకృష్ణ.



విజయవాడ స్టేషన్‌లో మంగళవారంనాడు నిలిచిపోయిన గూడ్సు బళ్ళు

Printed and Publishedby K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao